కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : బుధవారం 7 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 124, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## తెలంగాణలో...
# రెండు రోజులు భారీ వర్షాలు



హైదరాబాద్ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, -వివరాలు2లో

# అస్వస్థతకు గురైన అద్వానీ

## ఆసుపత్రికి తరలింపు



న్యూఢిల్లీ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) భాజపా సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీ మరోమారు అనారోగ్యానికి గురయ్యారు. మంగళవారం ఆయనను దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్చినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడిరచాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా -వివరాలు2లో



ఫిరాయింపులపై...
ఆదేశాలిచ్చే దాకా
## చర్య తీసుకోరా?
పార్టీ ఫిరాయింపులపై ప్రశ్నించిన హైకోర్టు 2

# తెలంగాణలో ఆందోళనకరంగా ఐటీ రంగం

**గణనీయంగా తగ్గిన ఐటి ఎగుమతులు**
**మూడవ వంతుకు పడిపోయిన ఐటీ ఉద్యోగాల కల్పన**
**తెలంగాణ అభివృద్ధిలో ఐటీ రంగానిది కీలకపాత్ర**



హైదరాబాద్ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడిరచారు. తాజాగా రిలీజ్కైన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేత కేటీఆర్ తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళనకరమైన విషయం ఏంటంటే కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని, 2022%-%23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల -వివరాలు2లో



గద్దర్‌కు
సిఎం రేవంత్
## నివాళి
2

## న్యాయ వ్యవస్థలో...
# సంస్కరణలు ఎప్పుడు?

### ఒక్కరోజు సిజెఐ స్థానంలో కూర్చుంటే ఒత్తిడితో పారిపోతారని వ్యాఖ్యలు

- మేము ఎంత ఒత్తిడిలో పనిచేస్తున్నామో తెలుసా..!
- ప్రతి ఒక్కరూ తమకేసే ముందు అంటే ఎలా
- సుప్రీం న్యాయవాదుల తీరుపై ఆగ్రహం
- న్యాయవ్యవస్థపై ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించు కోవట్లేదు
- ప్రతి పిటిషన్‌పై విచారణ, అయితే సమయం కావాలి
- న్యాయవాదుల తీరుపై సిజెఐ చంద్రచూడ్ అసహనం



**న్యాయమూర్తులు, కోర్టును శాసించవద్దన్న జస్టిస్ చంద్రచూడ్**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్) న్యాయవాదులపై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సుప్రీంకోర్టు న్యాయవాదులపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోర్టులు, న్యాయ మూర్తులపై ఎంత ఒత్తిడి ఉందో కనీసం అర్థం చేసుకోవాలని సీజేఐ అన్నారు. న్యాయవాదులు ఒక రోజు సీజేఐ స్థానంలో కూర్చుంటే ఎంత ఒత్తడితో పని చేస్తున్నామో అన్న విషయం తెలుస్తుందని చంద్రచూడ్ అన్నారు. ఒక్కరోజు తమ స్థానంలో కూర్చుంటే, మళ్లీ జీవితంలో ఆ స్థానంలోకి రాకుండా పారిపోతారని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పలువురు న్యాయవాదుల తీరుపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారు గానీ, న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ శివసేన (యూబీటీ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కౌన్సిల్ ధర్మాసనానికి అభ్యర్థించింది. అయితే, దీనికి సంబంధించిన పత్రాలు అందించేందుకు సమయం కావాలని ప్రతివాదులు కోరడంతో వచ్చే వారానికి వాయిదా వేసింది. దీంతో -వివరాలు2లో



## మానవతా దృక్పథంతో...
# హసీనాకు ఆశ్రయం

**బంగ్లాదేశ్ పరిస్థితులపై కన్నేసి ఉంచాం**
**భారతీయులను తరలించేంతటి ప్రమాదకర పరిస్థితులు లేవు**
**విదేశీ కుట్రలపై అంచనాకు రాలేమని రాహుల్‌కు సమాధానం**
**అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్) బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితంగా గమనిస్తోంది. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ విపక్ష నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించేంత ప్రమాదకరంగా అక్కడి పరిస్థితులు లేవని వెల్లడిరచారు. ‘భారతీయలను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో 12%-%13 వేల మంది భారతీయులున్నారు. పొరుగు దేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం అని మంత్రి వెల్లడిరచారు. అలాగే ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిరదన్నారు. మానవత్వ చర్యలో భాగంగానే ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ షేక్ హసీనాను గద్దె దింపడం వెనక -వివరాలు2లో



## వర్గీకరణపై తీర్పు
# దారుణం

**రిజర్వేషన్ల గొడవతోనే బంగ్లాదేశ్‌లో అల్లర్లు**
**దేశ సమగ్రతకు విరుద్ధంగా తీర్పు**
**మాజీ కేంద్రమంత్రి చింతామోహన్**

న్యూఢిల్లీ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ తప్పు పట్టారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, దేశ సమగ్రతకు విరుద్ధంగా సుప్రీం కోర్టు తీర్పు ఉందని చింతా మోహన్ విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సుప్రీం తీర్పు భారత అఖండతను దెబ్బతీసేలా ఉందని, దేశ పౌరుడిగా ధర్మాసనం తీర్పును వ్యతిరేకిస్తున్నానని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు దేశం పేదరికం, కులాల గురించి తెలుసా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో ఉన్న న్యాయమూర్తులు -వివరాలు2లో


## అంతర్జాతీయ సంస్థలకు...
# హైదరాబాద్ అనువైన కేంద్రం



**తెలంగాణలో**
**ఆర్సీఎం కంపెనీ కార్యకలాపాలు**
**అమెరికాలో రేవంత్**
**పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు**

హైదరాబాద్ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి -వివరాలు2లో

## నగర తాగునీటికి
# 5,560 కోట్లు



**గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు అనుమతి**
నగరానికి అదనపు జలాలతో పాటు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను సైతం నింపనున్నది
2



## జడ్ ప్లస్ భద్రత ఉన్నా...
# జగన్‌కు భయం ఎందుకు?
జగన్ తీరుపై మంత్రి లోకేశ్ విమర్శలు
2



## రుణమాఫీ ఫిర్యాదులపై...
# బీజేపీ కాల్ సెంటర్

**వేలాదిగా రైతుల ఫోన్లు: కిషన్ రెడ్డి**

హైదరాబాద్ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం జరిగింది. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా స్థానిక సంస్థల ఎన్నిలకపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అలాగే మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలంగాణ ఏర్పాటులో ఆమె కీలక భూమిక పోషించారని అన్నారు. ఇకపోతే భాజపా కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని కిషన్ రెడ్డి అన్నారు. దీనికి వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి చెబుతున్నారు. రుణమాఫీ కాకపోవడంతో వారంతా ఆందోళనలో ఉన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏంటో తెలియట్లేదని రైతులు -వివరాలు2లో



### ఫిరాయింపులపై...
### ఆదేశాలిచ్చే దాకా
## చర్య తీసుకోరా?

**పార్టీ ఫిరాయింపులపై ప్రశ్నించిన హైకోర్టు**

హైదరాబాద్ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలన్న పిటిషన్లపై కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా అంటూ హైకోర్టు సోమవారం అడ్వొకేట్ జనరల్ ని ప్రశ్నించింది. ఇప్పటికే నెల గడిచిందని, ఒకవేళ ఇంకో మూడు నెలలు వీటిపై నిర్ణయం వెలువరించక పోతే స్పీకర్ కూడా చర్యలు చేపట్టరా అని అడిగింది. భారాస తరపున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్, భాజపా శాసన సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సోమవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మరోసారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోర్టులో పిటిషన్లు పెండింగ్ లో ఉన్నంతవరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని న్యాయమూర్తి ప్రశ్నించగా ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి సమాధానమిస్తూ ఇవి రాజ్యాంగపరమైన అంశాలని, వాటిని కోర్టులు దాట వేయలేవని పేర్కొన్నారు. పిటిషనర్లు కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు స్పీకర్‌కు ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే హైకోర్టు ను ఆశ్రయించా రన్నారు.వాటిని పరిశీలించడానికి స్పీకర్‌కు తగిన గడువు కూడా ఇవ్వలేదన్నారు. పిటిషనర్లు స్పీకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ నిర్ణయం తీసుకునేదాకా కోర్టులు జోక్యం చేసుకోజాలవని సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ప్రస్తావించారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తరువాత వాటిని సవిరీక్షించవచ్చన్నారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ పిటిషన్లను తీసుకోవడానికే స్పీకర్ కార్యాలయం నిరాకరించిందని, హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసిన తరువాత తీసుకుందన్నారు. నెల రోజుల తరువాత కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ట్రైబ్యునల్‌గా స్పీకర్ నిర్దిష్ట గడువులోగా పిటిషన్లను తేల్చాల్సి ఉందన్నారు. వీటిపై మంగళవారం కూడా వాదనలు కొనసాగనున్నాయి.



### గద్దర్‌కు
## సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లులర్పించారు. ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. పొడుస్తున్న పొద్దు వీరీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగా ణమా అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజి నీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టి సారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంత తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి, తెలంగాణ జన సభతో పాటు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిలూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని, ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవకు గుర్తింపుగా నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా తమ ప్రభుత్వం మార్చిందని తెలిపారు. గద్దర్‌తో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.



### మానవతా దృక్పథంతో...
## హసీనాకు ఆశ్రయం

మొదటి పేజీ తరువాయి

విదేశీ కుట్ర ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. 'అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొ÷ల్ పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలాఉంటే.. హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం వదిలివెళ్లిపోవడం వెనక అమెరికా హస్తం ఉందనే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు ఆమె కొన్ని నెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధాన కారణమనే భావిస్తున్నారు.

## న్యాయ వ్యవస్థలో...
# సంస్కరణలు ఎప్పుడు?

మొదటి పేజీ తరువాయి

పిటిషనర్ తరఫు న్యాయబృందం అభ్యంతరం వ్యక్తంచేసింది. అంతకంటే ముందుగానే పిటిషన్‌ను విచారించాలని కోరింది. దీంతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఆగ్రహానికి గురయ్యారు. ముంబై చెంబూర్ కాలేజీలో విద్యార్థినిలు బురఖా, హిజాబ్ రద్దు చేసిన వ్యవహారంపై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారని కానీ న్యాయమూర్తుల వీరీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరని తెలిపారు. ప్రతి ఒక్క పిటిషన్‌పై విచారణ చేస్తామని దానికి ఒక తేదీని ఇస్తామన్నారు. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి కానీ న్యాయమూర్తులను, కోర్టును శాసించవద్దు అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. దీనిపై కొందరు విద్యార్థులు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. న్యాయమూర్తులు ఎఎస్ చందూర్కర్, రాజేష్ పాటిల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కళాశాల తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోబోమని తెలిపారు. విద్యార్థులు హిజాబ్, నఖాబ్, బుర్కా, స్టోల్స్, క్యాప్‌లు, బ్యాడ్జీలు ధరించరాదని డ్రస్ కోడ్ విధిస్తూ చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్‌జీ ఆచార్య, డీకే మరాఠే ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ విద్యార్థులు ఈ నెల ప్రారంభంలో ముంబై హైకోర్టును ఆశ్రయించారు. తమ మతాచారాలను పాటించడం తమ ప్రాథమిక హక్కు అని కానీ చెంబూర్ ట్రాంబే కాలేజ్ నిర్ణయం దీనికి విరుద్ధమని పిటిషనర్లు పేర్కొన్నారు. నఖాబ్, బుర్కా, హిజాబ్‌లపై ఉన్న పరిమితిని ఉపసంహరించుకోవాలని వారు మొదట కళాశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్‌ను అభ్యర్థించారు. అయితే కాలేజీ యాజమాన్యం మాత్రం



వివక్ష లేకుండా పౌరులందరికీ విద్యను అందించాలనే స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. బాంబే హైకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# వర్గీకరణపై తీర్పు దారుణం

మొదటి పేజీ తరువాయి

సంపన్నులని, వారు పేద వర్గాల గురించి తీర్పు ఇస్తారా అని చింతా మోహన్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎప్పుడన్న దళిత వాడల్లో తిరిగారా అని నిలదీశారు. ఎస్సీ వర్గీకరణపై న్యాయస్థానం అనాలోచిత, తల తిక్క తీర్పు ఇచ్చిందన్నారు. దేశంలో వెయ్యి ఉపకులాలు ఉన్నాయని.. ఎలా వర్గీకరణ చేస్తారని అన్నారు. వర్గీకరణపై కమిషన్ వేయాలని, కేంద్ర ప్రభుత్వానికి.. రాష్ట్రాలకు తలకాయ లేదని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపికలో క్రిమిలేయర్ ఉందా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీలు ఉంటే అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉండేది ఐదుగురేనా, మిగిలినవారు ఉత్తర భారత దేశం నుంచి వస్తారా అని చింతా మోహన్ ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఐదుగురు న్యాయమూర్తులు ఉన్నారని, ఢల్లీ, ముంబై నుంచి 10 మంది న్యాయమూర్తులు ఉంటారా? అన్నారు. ఇది క్రిమిలేయరా ఇక్కడ వర్గీకరణ ఉందన్నారు. దేశ సమైక్యతను దెబ్బతీసేవిధంగా ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. రిజర్వేషన్లు జోలికి మోదీ వెళ్ళారని, షేక్ హసీనాకు పట్టిన గతి పట్టకుండా కేంద్రం రిజర్వేషన్ల జోలికి వెళ్ళొద్దని చింతా మోహన్ మరొకసారి సూచించారు.



### అంతర్జాతీయ సంస్థలకు...
# హైదరాబాద్ అనువైన కేంద్రం

మొదటి పేజీ తరువాయి

డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరు లుండటంతో, హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య



స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

## జడ్ ప్లస్ భద్రత ఉన్నా...
# జగన్‌కు భయం ఎందుకు?

**జగన్ తీరుపై మంత్రి లోకేశ్ విమర్శలు**

అమరావతి ఆగస్ట్ 6(నిఘా న్యూస్) మాజీ సీఎం జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఉన్నా ఇంకా అభద్రతాభావం ఎందుకు అని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. జగన్‌కు ప్రస్తుతం 58 మందితో భద్రత ఉందని లోకేశ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. జగన్ భద్రతలో రెండు ఎస్కార్ట్ బృందాలు 10 మంది సాయుధ గార్డులతో భద్రత కాన్వాయ్‌లో రెండు అత్యాధునిక ల్యాండ్ క్రూజర్ బు÷%-%లలెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయని వివరించారు. ఇవి సరిపోక ఇంకా 986 మంది భద్రత ఎందుకు అడుతున్నారని లోకేశ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ఉన్న జడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కుదించడాన్ని సవాలు చేస్తూ మాజీ సీఎం జగన్ హైకోర్టులో సోమవారం వ్యాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# నగర తాగునీటికి 5,560 కోట్లు

హైదరాబాద్ ఆగస్ట్ 6(నిఘా న్యూస్) హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలను మెరుగు పరిచేందుకు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ మంగళవారం జీవో జారీ చేసింది. రెండో దశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులో నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను సైతం నింపనున్నది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో పనులు పూర్తి చేయనుంది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా అవుతున్నది. 2030 నాటికి నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని 170 ఎంజీడీల అదనపు జలాల్ని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందు కోసం గోదావరి నుంచే 30 టీఎంసీల నీటిని వాడుకునే వెసులుబాటు ఉన్నది. 2030 నాటికి హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుందని అంచనా. 2050



నాటికి 1014 ఎంజీడీలుగా ఉండబోతున్నది. ఫేజ్%-%1 కింద నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తున్నది. తాజాగా పథకం రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 15 టీఎంసీల్లో 10 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా.. మూసీ ప్రక్షాళనలో భాగంగా జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను వాప్కోస్ కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్‌హౌస్‌లు, సబ్‌స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్‌పూర్, శామీర్‌పేట వద్ద 780 ఎంఎల్‌డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తారు. ఘన్‌పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.



### తెలంగాణలో...
## రెండు రోజులు భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడ క్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫా బాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూ బాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృ తమై ఉంటుంది. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా గడిచిన 24గంటల్లో నిజామా బాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూ బాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోద్కెందని టీజీడీపీఎస్ పేర్కొంది.

### తెలంగాణలో
## ఆందోళనకరంగా ఐటీ రంగం

మొదటి పేజీ తరువాయి

నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడించారు. ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాంకాలను ప్రచురించారు. 2022%-%23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీలో అపాయింట్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023%-%24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవి చూసిందన్నారు. గత తెలంగాణ సర్కారు ఎన్నో ప్రగతిశీల పథకాలను అమలు చేసిందని, టీఎస్ఐపాస్ లాంటి పథకాలతో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ రంగాన్ని విస్మరిస్తోందని కేటీ ఆర్ పేర్కొన్నారు. ఐటీతో పాటు ఐటీఈఎస్ రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ సర్కారును కోరారు. ఐటీ పరిశ్రమలకు ఉపయుక్తంగా ఉండే విధానాలను కొనసాగించాలని కేటీఆర్ తన ట్వీట్‌లో కోరారు. ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్లకు మద్దతు ఇవ్వాలని, కొత్త రకమైన పెట్టుబడులను ఆకర్షించాలని తెలిపారు. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్ట్ అప్‌లకు అన్ని రకాలుగా సపోర్ట్ ఇవ్వాలని కేటీఆర్ చెప్పారు. మౌళిక సదుపాయాలను నిరంతరాయంగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉండాలని, శాంతి భద్రతలను కఠినంగా అమలు చేస్తే రాష్ట్రంలో ఐటీ రంగం సమగ్రమైన వృద్ధి సాధిస్తుందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీకి చెందిన రెండు రంగాలపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఐటీ ఎగుమతులు, ఐటీ ఉద్యోగాల కల్పనలో ప్రస్తుతం సర్కారు వెనకబడి పోయిందని, ఈ రెండిరటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని కేటీఆర్ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు.

### రుణమాఫీ ఫిర్యాదులపై...
## బీజేపీ కాల్ సెంటర్

మొదటి పేజీ తరువాయి

చెబుతున్నారని అన్నారు. వచ్చే నాలుగన్నరేళ్లు భాజపా నేతలు కష్టపడి పనిచేయాలి. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి 36 శాతం ప్రజలు ఓట్లు వేశారు. ప్రజల తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పనిచేద్దాం. ఆగస్టు 15న ఎర్రకోటపై 11వ సారి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయ నున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## అస్వస్థతకు గురైన అద్వానీ

మొదటి పేజీ తరువాయి

ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడిరచాయి. 96 ఏళ్ల ఆద్వాణీ వృద్ధాప్య సమస్యలతో బాధపడు తున్నారు. జూన్ చివర్లో కూడా ఆయన అస్వస్థతకు గురవడంతో ఎయిమ్స్‌లో చేర్చారు. యూరాలజీ వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. ఆ తర్వాత జుల్కై మొదటి వారంలో మరోసారి అనారోగ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీలో జన్మించిన ఆద్వాణీ సుదీర్ఘకాలం పాటు భాజపాలో పనిచేసి రాజకీయ కురు వృద్ధుడిగా పేరుగాంచారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారతరత్న'తో సత్కరించిన సంగతి తెలిసిందే.

# ఘనంగా జక్కంపూడి జయంతి వేడుకలు





## జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు

**కోరుకొండ, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి, పోరాట యోధుడు, మహానాయకుడు జక్కంపూడి రామ్మోహనరావు 71వ జయంతిని పురస్కరించుకుని ఆయన తనయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, కుటుంబ సభ్యులు, మిత్ర బృందం ఆధ్వర్యంలో నగరంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న ప్రియదర్శిని చెవిటి,మూగ విద్యార్థుల ఆశ్రమంలో జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జక్కంపూడి గణేష్‌తో పాటు రామ్మోహనరావు కుమార్తె సింధు సహస్ర,కుటుంబ సభ్యులు జక్కంపూడి ప్రకాష్, సూర్య ప్రభావతి, కొమ్ముల సాయి,కొమ్ముల సూర్య తదితరులు విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించారు. ముందుకు దివంగత వైఎస్ఆర్, జక్కంపూడి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతనరం కేక్ కట్ చేసారు. ఆకుల వీర్రాజు మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎమ్మెల్యేగా రెండు సార్లు మంత్రిగా పనిచేసి తూర్పు గోదావరి జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషిచేసారన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని నివాళు లర్పించారు. తనను సోదరుడిగా ఆత్మీయంగా చూసేసారని గుర్తు చేసుకున్నారు. ఆయన తనయుడు జక్కంపూడి రాజా, గణేష్‌లు రామ్మోహనరావు జయంతి సందర్భంగా రక్తదానం, అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గణేష్ మాట్లాడుతూ తాము జక్కంపూడి రామ్మోహనరావు అడుగు జాడల్లో నడుస్తూ ఆయన వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ప్రతీ ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అయితే ఈ ఏడాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవడంతో కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమయ్యా మని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మళ్లీ వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి తీసుకుని రావడానికి అహర్నిశలు శ్రమిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, ఆకుల శ్యామ్, మనోజ్, జక్కంపూడి గణేష్ మిత్రబృందం పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జైపురి కాలనీలో గంజాయి స్వాధీనం



**ఉప్పల్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** నాగోల్ జైపురి కాలనీలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. జైపురి కాలనీ కాలనీలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లి అప్పన్నపేటకు చెందిన ఆకుల మిత్ర చైతన్య, పెద్దపల్లి నిట్టూరుకు చెందిన మహమ్మద్ రఫీ లతీఫ్ లను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకోగా వారి వద్ద 100 గ్రాముల గంజాయి దొరికింది. నిందితులు ఇచ్చిన సమాచారంతో మీర్పేట ద్వారకామాయి కాలనీలోని సిరిసిల్ల ఎల్లందుకుంటకు చెందిన ధమ్మని అరవింద్, పెద్దపల్లి శాంతినగర్ చెందిన బండ సాయి చరణ్ నివాసముంటున్న ఇంటిలో సోదాలు చేయగా 5.317 కిలోల గంజాయి పట్టుబడింది. నలుగురు నిందితులు సీలేరు ఆంధ్రప్రదేశ్ బోర్డర్ నుంచి గంజాయి తీసుకువస్తున్నారు. 4 వేలకు కిలో చొప్పున అక్కడ కొనుగోలు చేసి హైదరాబాద్ కు తీసుకువచ్చి చిన్న ప్యాకెట్లను తయారు చేసి విక్రయాలు కొనసాగిస్తున్నారు. వచ్చిన డబ్బులు నలుగురు నిందితులు సమానంగా పంచుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఆకుల మిత్ర చైతన్య, మహమ్మద్ లతీఫ్, దమ్మని అరవింద్ లను అరెస్టు చేయగా బండి సాయి చరణ్ పరారీలో ఉన్నారని తెలిపారు. ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. ఓంకార్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, పి.నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు.

# జయశంకర్ కు నివాళులు అర్పించిన పోలీసులు



**ఇల్లందు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాని కి పూలమాల వేసి నివాళులు అర్పించిన పోలీసులు. ఈ సందర్భంగా డి.ఎస్.పి చంద్రభాను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర వెలకట్ట లేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువ లేనిదన్నారు. తెలంగాణే శ్వాసగా తెలంగాణే ధ్యాసగా తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా బ్రతికి ఎంతోమందికి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. తొలితరం మలితరం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ఒకరన్నారు. రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పాత్ర ఎంతో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడని ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన ప్రజలను ముందుండి నడిపించారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ను మనం తెలంగాణ సిద్ధాంత కర్తగా పిల్చు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ. ఎస్సై లు నాగుల్ మీరా సూర్యం. ఏఎస్ఐలు అబ్దుల్ ఘని రవి నాగేశ్వరరావు. హెడ్ కానిస్టేబుల్స్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు,

# ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు

## ప్రభుత్వ పాఠశాలలో జయంతి వేడుకలు



**ముస్తాబాద్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు కర్త ఆచార్య జయశంకరేనని వారు చూపిన బాటలో నడిచిన తెలంగాణ ఉద్యమ ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. మనమంతా వారికి రుణపడి ఉండాలని వివరించారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ ఎంతో గొప్ప మేధావి వారి ఆశయాలను మనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులు ఆచార్య జయశంకర్ జీవిత విశేషాలను వివరించారు . ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వేణుగోపాల్ చారి, సత్యనారాయణ రావు, స్వరూప, అనిత, రమణ, రవీందర్ రెడ్డి, బాలకిషన్, శారద దేవి, రాములు, శ్రీనివాస్, పర్ష రాములు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి



**జవహర్ నగర్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులుగా బావించి, అదుపులోకి తీసుకున్న దళిత మహిళా కుటుంబాన్ని మగ పోలీసులు అమానవీయమైన శారిరక, మానసిక చిత్రహింసలకు గురిచేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ జవహర్ నగర్, గబ్బిలాల పేటలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. భారత ప్రగతిశీల మహిళా సంఘం(ఐపిఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, స్థానిక బస్తీ ప్రజలు, పాత్రికేయులు పాల్గొన్నారు. తాము నేరం చేయకున్న, బలవంతంగా దొంగతనం నేరాన్ని ఒప్పించే క్రమంలో తన కన్న కొడుకు ముందే తల్లిని కొట్టి, కొడును తల్లి చూస్తుండగా దారుణంగా కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. థర్డ్ డిగ్రీ హింసాపూరితమైన చర్యల ద్వారా కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్చ పోగా, పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఆర్.ఎం.పి. నాగేందర్ అనే ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటా హుటిన తరలించారని అన్నారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో అవస్థతకు గురైయ్యిందని పేర్కొన్నారు. వెంటనే ఆ కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన పోలీసులే మహిళలపట్ల యమకింకరులుగా మారడం అమానుషం అన్నారు. అవినీతి ఒప్పందంలో బాగంగా ఇంతంటి దారుణానికి ఒడిగట్టడానికి కారణమైన ఫిర్యాదుదారుడు నాగేందర్ పై కూడ చట్టపరమైన చర్యలు గైకొనాలని ముక్త ఖంఠంతో నినదించారు. బాదిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) షేక్ షావలి, ఎమ్మార్పీఎస్ మబ్బు అంజయ్య, టిఎన్ఎస్ఎస్ మహ్మద్ జావేద్ పాషా, బుడుగ జంగం త్రుపాటి లలిత, ఫాతిమా నాగారం శారద, అనిత, మంజుల, కళావతి, నిర్మల, అరుణ, చికెన్ యాదగిరి, మటన్ యాదగిరి ప్రజాసంఘాలు, స్థానిక గబ్బిలాల పేట బస్తీ వాసులతో పాటు మేడస్వామి, సిద్దులు, చీటూరి కుమార్, సుదగాని వెంకటేష్, కొన్నె శ్రీనివాస్, సాగ వెంకటేష్ రాంమడుగు రాజు, ఆకునూరి ప్రశాంత్, విజయ్, మాచర్ల కుమార్ తధితరులు సంఘీభావం తెలియజేస్తూ డిమాండ్ చేశారు.

## వైద్య శిబిరాలు వినియోగించు కోవాలి: ఎమ్మెల్యే



**యాఖత్ పుర, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** యాఖత్ పుర లోని రెయిన్ బజార్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని యాఖత్ పుర ఎమ్మెల్యే జఫ్ఫార్ హుస్సేన్ మిరాజ్ ప్రారంభించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడారు. పెద్దలకు ఉచితంగా వైద్యం అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వైద్యులను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## తహసిల్దార్ నిత్యానంద బాబుకు సన్మానం



**చంద్రగిరి, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన జె.నిత్యానంద బాబును మంగళవారం మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి,మాజీ వైస్ ఎంపీపీ తలారి బాలశంఖర్ కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శ్యాలువ కప్పి సన్మానించారు. మండలంలో రెవెన్యూ సమస్యలపై స్పందించి త్వరితగతిన పరిష్కారానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. పాకాల తాసిల్దార్ జె.నిత్యానంద బాబు మాట్లాడుతూ గతంలో కుప్పంలో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పాకాల కు బదిలీ అయ్యానని,తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

## జయశంకర్ కు కలెక్టర్ నివాళులు



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి పాల్గొని మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్రం కోసం పలు పుస్తకాలు రచించారని, అధ్యాపకుడిగా వారు చేసిన సేవలను, మార్గ నిర్దేశకత్వాన్ని కొనియాడారు. ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకుని తమ వృత్తి పట్ల చిత్త శుద్ధితో నిబద్ధతతో వ్యవహరించాలని ఈ సందర్భంగా కోరారు. వారు కలలు కన్న తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి మన వంతు కృషి చెయ్యాలని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జె ఎల్ బి.హరిప్రియ ఏఓఎల్ రామ్మోహన్, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా నిజాంపేట్, కొత్తపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్‌కు పాఠశాల విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ కు ఘన నివాళు లర్పించిన పంచాయతి సెక్రటరీ పొమ్యు నాయక్ ప్రధానోపాధ్యాయులు రమేష్ అంగన్వాడీ టీచర్ లక్ష్మి. ఈ కార్యక్రమంలో కై.సాయిలు కుర్మ మల్లేష్ దేవుని పల్లి సాయిలు మల్లయ్య సంగయ్య సాయిలు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

*-నిజాంపేట్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):*

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**లోకేశ్వరం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** మండలం లోని మన్మద్ జెడ్ పి పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్త అని తెలంగాణకు నీళ్లు,నియామకాలు,నిధులలో జరుగుతున్న అన్యాయాన్ని ఆనాడు ప్రజలకు వివరించి చైతన్య పరిచారని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**లోకేశ్వరం. ఆగష్టు 6 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో మంగళవారం ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ,సర్పంచులు,ముత్త గౌడ్, సాలయి నరేష్,మాజీ ఎంపీటీసీ తదితరులు ఉన్నారు.

## మొక్కులు చెల్లించిన జ్యోతుల లక్ష్మీదేవి



**గోకవరం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన జ్యోతుల నెహ్రూ గెలుపుతో జ్యోతుల లక్ష్మీ దేవి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు గోకవరం, గుమ్మళ్ల దొడ్డి, అచ్చుతాపురం, వీర్లంక పల్లి, బావాజీపేట,ఎదురుపాక గ్రామాలలో ఉన్నటువంటి ప్రతి గుడిలో ఉన్నటు వంటి గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించడం జరిగింది. ఎంతో భక్తి, శ్రద్దలతో నియమ,నిష్టలతో అమ్మవార్లకు పూజలు నిర్వహించి ధూప,దీప, నైవేద్యాలతో అమ్మవారిని పూజింజి చీర,సారే, గాజులు సమర్పించిన లక్ష్మీదేవి. ప్రతి గ్రామంలోను ఆలయ కమిటీ వారు,స్థానిక టిడిపి నేతలు లక్ష్మీదేవిని సాదరంగా ఆహ్వానించి పూల మాలలతో, సాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ తండ్రి సమానులు తన మామగారైన జ్యోతుల నెహ్రూకు ఎమ్మెల్యేగా విజయం దక్కాలని దేవతలకు గతంలో మొక్కు కోవడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే ప్రస్తుత మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అమ్మవార్లని దర్శించు కోవడం పూర్వజన్మ సుకృతమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన,బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం




**లోకేశ్వరం, ఆగష్టు 6 (నిఘా న్యూస్):** తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామానికి చెందిన సలీం ఇటీవల మృతి చెందాడు. పదో తరగతి చెందిన బాల్య మిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.30 వేలను సేకరించారు. ఆనగదును మంగళవారం స్నేహితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు గ్రామ గ్రామస్తులు, గంజాల గంగాధర్ జేబన్న, మిత్రులు ఇంద్రకరణ్ గౌడ్ సాగర్ గౌడ్, గంగా ప్రసాద్, యోగేశ్, నర్సింలు, లింగన్న, రమేశ్, శ్రీకాంత్, నవీన్, శంకర్ సాయన్న, శ్రీనివాస్, ఆనంద్. భూమేశ్, తదితరులు, ఉన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నేతలు



**పామర్రు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం లోనీ పెదముత్తేవి గ్రామం కోసూరు గ్రామం లో ఈ అమ్మకు ఒక మొక్క కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు సర్పంచ్ ల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరువోలు బుచ్చిరాజు,కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శులు తుంగల మురళీ, పామర్రు ఇన్చార్జి అంగడాల సతీశ్, పార్లమెంట్ కన్వీనర్ గాంధీ, పామర్రు అసెంబ్లీ కో - కన్వినర్ కొల్లూరి రమేష్, మొవ్వ మండల అధ్యక్షులు మదిరి కిరణ్ బాబు సనక ప్రశాంత్ పెద్దముత్తేవి సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న (పెద్దముత్తేవి) కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బాటలు వేసిన సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

*-ముస్తాబాద్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):*

## నేడు పాతపట్నంలోని.. నాలుగు మండలాల్లో ప్రజాదర్బార్

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**శ్రీకాకుళం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలు నేరుగా విని తెలుసుకొని పరిష్కరించుటకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రజాదర్బార్ ఏర్పాటు చేసారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి నాలుగు మండలాల్లో జరుగు ప్రజాదర్బార్ కార్యక్రమం వివరాలు విడుదల చేసారు.ఈ నెల 7వ తేది ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు మెళియాపుట్టి మండలంలో ప్రజా దర్బార్ ఉంటుందని తెలిపారు. ఉదయం 10:15 నుండి మధ్యాహ్నం 12:15 వరకూ కొత్తూరు మండలంలో ప్రజా దర్బార్ ఉంటుందని తెలిపారు.అలాగే మధ్యాహ్నం 12:30 నుండి 2:30 గంటల వరకు ఎల్.ఎన్.పేట మండలంలోనూ, మధ్యాహ్నం 2:45 నుండి 4:45 వరకూ హిరమండలంలోనూ, సాయంకాలం 5:00 నుండి 7:00 వరకూ పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని,ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

## కొలిమిగుండ్ల సీఐగా రమేష్ బాబు



**కొలిమిగుండ్ల, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ సీఐగా రమేష్ బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలోని అన్ని గ్రామాలలో మట్కా, పేకాట, నాటు సారాయి, ఇంకా తదితర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్ బాబు తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలో శాంతి భద్రతలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తామని అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు.

## వేతనాలు చెల్లించండి... లేకపోతే తిండైనా పెట్టించండి

### ఖాళీ కంచాలతో ఉపాధి కూలీల నిరసన




**శ్రీకాకుళం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** బకాయి పడిన ఉపాధి హామీ పథకం బిల్లులు తక్షణమే చెల్లించాలని,లేకుంటే తిండైనా పెట్టాలని ఉపాధి హామీ కూలీలు విన్నూత్న నిరసన చేపట్టారు.పాతపట్నం నియోజక వర్గంలో కొత్తూరు మండలంలో గొట్టిపల్లి గ్రామ సచివాలయం ఎదుట మంగళవారం ఖాళీ కంచాలతో ఉపాధి హామీ వేతనదారులు నిరసన చేపట్టారు.ఉపాధి కూలీలకు బకాయి వేతనం తక్షణమే విడుదల చేయాలని, లేకపోతే కనీసం తిండి అయిన మాకు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమకు న్యాయం చేయకపోతే ఉపాధి హామీ కార్యాలయాలను ముట్టడిస్తామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ తెలిపారు. అనంతరం ఉపాధి హామీ వేతనదారులుతో కలిసి సంబంధిత అధికారులుకు వినతి పత్రం అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గొట్టిపల్లి గ్రామ ఉపాధి హామీ వేతనదారులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి

### గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్



**లోకేశ్వరం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** మండలంలోని రాజుర గ్రామంలో పచ్చదనం- స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఐకేపీ సంఘ భవనం, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రాంగణంలో ఐకేపీ మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయులు రేగుంట రాజేశ్వర్ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే ఆధారం అని ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ మహిళ అధ్యక్షురాలు సరస్వతి, సిఏ లు మధురాణి, దివ్య, అన్నపూర్ణ హెచ్ఎం రవీందర్, హెచ్ఎస్ నరేష్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి,మురళీ మనోహర్ రెడ్డి విజయ్ కుమార్, చంద్ర శేఖర్, అర్చన, శంకర్‌సింగ్, రవి,విద్యార్థులు,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లలిత,పద్మ, శోభ, ఏఎన్ఎం గోదావరి, ఆశా కార్యకర్తలు సవిత,శ్రీలత,మమత పాల్గొన్నారు.




జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేట్ భరత్ నగర్ కమ్యూనిటీహాల్ లో మంగళవారం హెల్త్ చెకప్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పద్మ, సీనియర్ నాయకుడు బి. వెంకట రెడ్డి,హెల్త్ చెకప్ ఇంచార్జ్ డాక్టర్ దీప్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత బిఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

*–బాగ్ అంబర్ పేట్, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):*

## ఘంటసాల పాలిటెక్నిక్ కళాశాలకు.. నూతన భవన నిర్మాణానికి కృషి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




**పామర్రు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రకటించారు. మంగళవారం ఆయన ఘంటసాలలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరైన ఈ పాలిటెక్నిక్ కళాశాలను అప్పట్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో ఏర్పాటు చేయగా, ఆ భవనాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. భవనాలకు మరమ్మత్తులు చేయించాల్సి ఉందని సిబ్బంది తెలిపారు. ప్రహరీ గోడ నిర్మించాలని కోరగా రూ.11 లక్షలతో ప్రహరీ నిర్మిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లలో ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ కళాశాల భవనాల పరిస్థితి ఏమాత్రం బాగోకపోయినా కనీసం గత ప్రభుత్వంలో ప్రతిపాదనలు కూడా చేయలేదన్నారు. ఈ కళాశాల గురించి నిర్లక్ష్యం చేసిన గత పాలకులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిశీలిస్తే పరిస్థితి బాధాకరంగా ఉందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఈ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనాలు నిర్మిస్తామని, సిబ్బందిని నియమిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఘంటసాల మండలంలో రూ.మూడు కోట్లతో రహదారులు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజవర్గంలో అన్ని అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, ఉప సర్పంచ్ అయినంపూడి భాను, ప్రిన్సిపాల్ సత్య ప్రియ లలిత, అధ్యాపకులు లహరి, పద్మావతి, పీఆర్ ఏఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత జయంతి వేడుకలు

### విద్యార్థి నాయకుల పదవీ స్వీకరణ కార్యక్రమం




**బార్కస్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** కులీ కుతుబ్షా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల బార్కస్ బాయ్స్ 1 ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి ఆధ్వర్యములో మంగళవారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే విద్యార్థి నాయకుల పదవీ స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా విచ్చేసిన ఐదవ తరగతి విద్యార్థులను ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. తదనంతరం విద్యార్థి నాయకులకు నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ వారికి బ్యాడ్జీలను బహుకరించారు. ఆ తరువాత పాఠశాల పేరు నిలిపే విధంగా క్రమశిక్షణతో ప్రవర్తిస్తూ, బాధ్యతాయుతంగా నాయకుల వలె మెలుగుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులందరికీ విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భముగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ సమాజంలోని పరిస్థితులను బట్టి విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. జీవితంలో ఎదగాలంటే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవలసి వస్తుందని, వాటినన్నింటిని అధికమిస్తూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. విద్యార్థులందరూ లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే విద్యార్థి నాయకులను అభినందించారు. వారు నిర్వర్తించవలసిన బాధ్యతలను తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను, వారిని సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను చిన్నారులు ప్రదర్శించారు. పలువురు విద్యార్థి నాయకులు తమ ప్రసంగాల ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి

### విద్యాశాఖ అధికారి వడ్డెన్న



**కాచిగూడ, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** కళాశాలలో చదువుతున్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించే బాధ్యత ఫిజికల్ డైరెక్టర్లపై ఉందని హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి.ఒడ్డెన్న అన్నారు. హైదరాబాద్ జిల్లా జూనియర్ కాలేజ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించే విధంగా క్రీడా అధ్యాపకులు కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు నేడు ఎక్కువ సమయాన్ని సెల్ ఫోన్లు వాడుతున్నారని వారిని మైదానంలోకి తీసుకొచ్చి ఆడించే బాధ్యత ఉపాధ్యాయులు, ముఖ్యంగా ఫిజికల్ డైరెక్టర్లు తీసుకోవాలని ఆయన చెప్పారు. విద్యార్థులు మానసికంగా శరీరంగా వికాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని ఆయన తెలిపారు. ప్రతి క్రీడాంశంలో మాస్ పార్టిసిపేషన్ ఉండాలని ఆయన సూచించారు. తెలంగాణ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో కూడా ఫిజికల్ డైరెక్టర్ నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తప్పనిసరిగా ప్రతి జూనియర్ కళాశాలలో క్రీడలకు ఒక పీరియడ్ కేటాయించాలని ఆయన విద్యాశాఖ అధికారులను కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇచ్చే ఉచితంగా పుస్తకాలు ఇచ్చినట్లుగా తప్పనిసరిగా క్రీడా సామాగ్రిని ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.జక్కయ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉమారావ్, అన్న మేరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం

### లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు డా.బొడ్డేపల్లి సురేష్




**శ్రీకాకుళం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో ముఖ్యమని, శ్రేయస్కరం అని,తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని ప్రముఖ వైద్యులు,సంఘ సేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు లయన్ డా.బొడ్డేపల్లి సురేష్ అన్నారు.నగరంలోని సింధూర హాస్పిటల్ ఆవరణలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సురేష్ మాట్లాడుతూ బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని సూచించారు. శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలే ఆహారంగా అందించాలని, ఎటువంటి ద్రవ పదార్థాలు అందించవద్దని సూచించారు. చిన్నారులకు డబ్బా,పాల ప్యాకెట్ల పాలు పట్టించొద్దని తెలిపారు. చిన్నారుల్లో తల్లిపాలతోనే వ్యాధి నిరోధకశక్తి లభిస్తుందని జీర్ణవ్యవస్థను మెరుగు పరిచి, ఎదుగుదలను పెంచుతుందని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కుర్మాన వినోద్ కుమార్ తెలిపారు. గర్భిణిగా ఉన్న సమయంలో మంచి పౌష్టిహారాన్ని తీసుకోవాలని ద్వారా చెప్పారు. మాతాశిశు మరణాలను తగ్గించేందుకే ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బిడ్డకు పాలివ్వడం వలన తల్లికి కూడా లాభాలున్నాయన్నారు. ప్రసవంలో తల్లి బరువు ఎక్కువ పెరుగుతుందని పాలివ్వడం వలన బరువు తగ్గుతారని చెప్పారు. రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, రక్తపోటు, టైప్ 2 మధుమేహం వంటి రోగాలు భవిషత్తులో రాకుండా అడ్డుకుంటాయని వివరించారు. భవిష్యత్తులో బిడ్డలకు రోగాలు రాకుండా కాపాడటంలో తల్లి పాలు కీలక పాత్ర పోషిస్తాయని సింధూర హాస్పిటల్ డాక్టర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మాలతి చెప్పారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పొన్నాడ. రవికుమార్, మెంటార్ నటుకుల.మోహన్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డా.బాడాన.దేవా భూషణ్ రావు,సెక్రటరీ డా.పైడి.సింధూర, కోశాధికారి జోగి.భారతి,డైరెక్టర్స్ టెక్కం రామ్ గోపాల్,సభ్యులు జర్నలిస్ట్ కామేష్, పొడుగు చరణ్,ఉర్లాం శివతేజ, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల పోచంపల్లి లో ఎల్లమ్మ బోనాలు



**మేడ్చల్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. బీరప్ప కాలనీలో గల ఎల్లమ్మ బావి దగ్గర గల ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలను మహిళలు సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ గత మూడు సంత్సరాలుగా తన ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎల్లమ్మ తల్లికి అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించుకుంటామని ఆయన తెలిపారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎల్లమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సకాలంలో వర్షాలు పడి రైతులకు మంచి దిగుబడి రావాలని, మున్సిపల్ ప్రజలందరినీ అమ్మవారు ఎప్పుడు చల్లగా చూడాలని కూడా కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం ఎల్లమ్మ వారికి ఘటంతో ప్రారంభమై అమ్మవారికి బోనాల సమర్పించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, అమరం మోహన్ రెడ్డి, కమిషనర్ స్వామి, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్ రెడ్డి, హేమంత్ రెడ్డి, నాయకులు సంజీవ గౌడ్, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, నాగరాజ్, ఆర్ఓ శ్రీనివాస్ గౌడ్, దానం గారి కృష్ణారెడ్డి, కిషన్, సురేష్, ఆంజనేయులు, యాదగిరి, మున్సిపల్ స్టాఫ్ వివిధ పార్టీల నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలలోనే కల్తీ ఉండనిది

### తల్లి పాల వారోత్సవంలో లయన్ సభ్యులు



**కరీంనగర్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** తల్లిపాల వారోత్సవాల సంధర్భంగా శ్రీనగర్ మహిళా లయన్స్ క్లబ్ సభ్యులు, అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీ లకు, బాలింతలకు పిల్లలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా జోనల్ చైర్మన్ గడప కోటేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీనగర్ మహిళా లయన్స్ క్లబ్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఇట్టి క్లబ్ ద్వారా ఎన్నో రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, తోచిన సహాయం సహకారాలు చేయనున్నామన్నారు. ఐ సి డి యస్ సూపర్వైజర్ బల్మూరి విజయ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ తల్లిపాల మాత్రమే కల్తీ లేనివని అవి బిడ్డకి ఎంతో ఆరోగ్యకరమైనవని, పుట్టిన వెంటనే తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు గడప నిరంజన దేవి, కార్యదర్శి కంటె విజయ, ఉపాధ్యక్షురాలు కడారి విజయ, జాయింట్ సెక్రెటరీ లావణ్య, డైరెక్టర్ సంద స్వప్న, అంగన్వాడి టీచర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## దళితులను విభజించడమే వర్గీకరణ లక్ష్యం

### సుప్రీం తీర్పుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**శ్రీకాకుళం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** దళిత కులాలను విభజించు పాలించాలని దుర్బుద్ధితోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఉందని, దళిత సంఘాలు జెఎసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సీ మేనేజ్మెంట్ హాస్టల్ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్సీ కులాలను ఏ,బి,సి,డి గా విభజించి,తద్వారా అనైకత సృష్టించి ఉన్న హక్కులను హరించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తుగడలు వేసాయని ఆరోపించారు. సుప్రీం కోర్టు తీర్పుపై అప్పీలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.సుప్రీం కోర్టు ద్వారా పాలకులు తమ కుట్రలను నెరవేర్చుకుంటున్నారని ఆరోపించారు. ఇది చాల దుర్మార్గమైన చర్య. ఎస్సీలను విభజించి బలహీనపరిచి, నిర్వీర్యం చేయడానికే ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారని దుయ్యబట్టారు. సుప్రీం కోర్టు తీర్పును వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి కుప్పిలి కామేశ్వరరావు, తలసముద్రం సూర్యం ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో పట్ట పాపారావు,సామ దామోదర రావు,కురాకుల యాదవ్, తుంగాన గురుమూర్తి,బోకర బాలకృష్ణ, బోకర చిన్నారావు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించిన మధుకర్

### డి సి హెచ్ ఎస్ అధికారి డా.ప్రదీప్ కుమార్




**వికారాబాద్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** సీనియర్ సహాయకులు మధుకర్ అంకిత భావంతో విధులు నిర్వహించే వారని, ఉన్నత అధికారులతో అందరితో క్రమశిక్షణతో మెలిగే వారని డి. సి. హెచ్. ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ రామచంద్రయ్య సీనియర్ సహాయకులు మధుకర్ సేవలను కొనియాడారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని డి సి హెచ్ ఎస్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న మధుకర్ పదవి విరమణ పొందడంతో డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పదవి విరమణ అభినందన సమావేశం నిర్వహించారు. సీనియర్ సహాయకులు మధుకరన్ తో పాటు దంపతులైన బి.రజిని కుమారికి పూలమాలలతో, శాలువలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. వారు మిగిలిన జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ ఆర్. ఎం. ఓ డాక్టర్ చందర్, ఏడి హాఫీజ్, ఏ.ఓ. భారతి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 లు, శంకరమ్మ, అమృత, హెడ్ నర్స్ శాలిని, హెడ్ నర్స్ పద్మ, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ కు నివాళి



**ఉప్పల్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** తెలంగాణ నాదాన్ని వినిపించిన పోరాటశీలి ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతిని ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఈఈఎల్ నాగేందర్ నాయక్, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ నాగేందర్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకూ పోరాడిన వ్యక్తి ప్రొఫెసర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని,రాష్ట్ర సాధన కోసం జీవితాంతం బ్రహ్మచారి గానే ఉన్నారని తెలంగాణకు జరిగిన అన్యాయంపై కేసీఆర్ సహా ఎంతో మందిని చైతన్యవంతం చేశారని జనాన్ని జాగృతం చెయ్యడంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

### మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి చైర్ పర్సన్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి కౌన్సిలర్ లు నాయకులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి చర్లపల్లి శంకరయ్య గౌడ్ విజయ్ శేఖర్ రెడ్డి చిరంజీవి శ్రీరాములు గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయం.. నిర్మాణ పనులను పరిశీలించిన బాలిరెడ్డి



**కొలిమిగుండ్ల, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో ఉన్న గుండం ఆంజనేయ స్వామి సన్నిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పట్టాభి రామాలయం గుడి నిర్మాణ పనులను టిడిపి నాయకుడు ఇటిక్యాల బాలిరెడ్డి కోరుమానుపల్లె గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం పరిశీలించారు. త్వరలోనే గుడి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఇటిక్యాల బాలిరెడ్డి తెలిపారు.

## తూప్రాన్ లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయండి

### ఎంపీ రఘునందన్ రావును కలిసిన బిజెపి నేతలు



**తూప్రాన్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండల అభివృద్ధిపై మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో కలిసిన బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్. తూప్రాన్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీతో భాజపా నాయకులు చర్చించారు. ఎంపీ పరిధిలోని ముఖ్య నాయకులు మూడు రోజులపాటు రఘునందన్ తో పాటు ఉండి కేంద్ర ప్రభుత్వంతో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని వారు కోరారు. రఘునందన్ రావు సానుకూలంగా స్పందించి ప్రత్యేకంగా తూప్రాన్ లో మెజారిటీ ఇచ్చినందున తూప్రాన్ పైన దృష్టి సారిస్తానని జానకి రాముకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు అవగాహన




**మల్కాజిగిరి, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** నేరెడ్ మెట్ పోలీస్ లు వాజ్ పాయ్ నగర్ లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో డ్రగ్స్ కల్చర్ విద్యార్థుల పై ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఏదైనా అనుమానం వస్తే పోలీస్ ల దృష్టికి తేవాలని ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలపై ఎటువంటి ప్రభావం ఉంటది అనేది ఈ సదర్భంగా వారు వివరించారు.



**మండలంలోని పలు కార్యక్రమాలకు హాజరై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ గ్రామాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధిని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.**

*–బెజ్జంకి, ఆగస్టు 6 (నిఘా న్యూస్):*

# మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

**మేడ్చల్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం పరిధిలో పిల్లలు ఆడుకునేందుకు పార్కు స్థలాలను ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ స్వామికి సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ గౌతమ్ తో పాటు మున్సిపల్ కమిషనర్ స్వామి ప్రత్యేక అధికారి, మున్సిపల్ అధికారులు మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్న గారి ప్రభాకర్ మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పచ్చదనం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. అనంతరం ఏజీ కాలనీలో పార్కు స్థలాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ కలెక్టర్ గౌతమ్ వెంట మేడ్చల్ తాసిల్దార్ శైలజ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి, ప్రత్యేక అధికారులతో పాటు గుండ్ల పోచంపల్లి వైస్ చైర్మన్ దామన్న గారి ప్రభాకర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలు ఆటలు ఆడుకోవడానికి విశాలమైన ఆట స్థలాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలు ఆటల ఆడుకునే విధంగా ఆట స్థలం ఉండాలని,



గ్రౌండ్ ను మట్టితో చదనుచేసి పిల్లలు ఆటలు ఆడుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో విశాలమైన భవనాలు బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని, వీటికి అనుకూలంగా టాక్స్ లను వసూలు చేయాలని కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచించారు.

# పర్యటక రంగంలో కడియం నర్సరీల భాగస్వామ్యం



### మధురపూడి విమానాశ్రయంలో కలెక్టరు పి.ప్రశాంతి

**కోరుకొండ, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** మంగళవారం మధురపూడి విమానాశ్రయం కలెక్టర్ సందర్శించడం జరిగింది. తూర్పు గోదావరి జిల్లాను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశలో కడియం నర్సరీలకు అదనపు ఆకర్షణ ఆదాయ కేంద్రం గా మలిచే దిశలో కడియం నర్సరీలు సోయబాలు, పచ్చదనం పరీఢవిల్లేలా స్టాల్ ఏర్పాటు చేసేందుకు క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలన చెయ్యడం జరిగిందన్నారు. పుష్కరాలకు ముందుగా హరివిల్లు (పూల స్టాల్) ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. గోదావరి పుష్కరాలు నేపథ్యంలో సాంస్కృతిక, పర్యాటక, ఆధ్యాత్మిక నర్సరీల హబ్ గా గుర్తింపు దిశలో మధురపూడి విమానాశ్రయంలో కడియం నర్సరీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలాగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంలో భాగంగా క్షేత్ర స్థాయి పర్యటన ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఈ సందర్శనలో భాగంగా ప్రముఖులు పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్డీవో కె.ఎల్. శివజ్యోతి, ఎయిర్ పోర్ట్ అధికారి ఎస్.జ్ఞానేశ్వర రావు, ఎపిఎమ్ఐపి అధికారి ఏ.దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

### డాక్టర్.గోలివి మోహన్ పిలుపు

**శ్రీకాకుళం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** జిల్లాలో జరుగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డాక్టర్ గొలివి మోహన్ అన్నారు. మంగళవారం నరసన్నపేట జ్ఞాన జ్యోతి కళాశాల నందు అఖిల భారత యువజన సమాఖ్య (ఏ.ఐ.వై.ఎఫ్) ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై చర్యలు నియంత్రణ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ గోలివి మోహన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం ద్వారా విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ సతీష్ కుమార్, ఏ ఎస్ ఐ అసిరినాయుడులు మాట్లాడారు. మండల విద్యాశాఖ అధికారి యు.శాంతారావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, జ్ఞాన జ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడుతూ భారతదేశంలో యువత పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో హెరాయిన్, కోకాయిన్, గంజాయి లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలు అనేక ప్రాంతాల నుండి తరలిస్తున్నప్పటికీ వాటిని




అరికట్టడంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. తల్లిదండ్రులు మాటలు విని మంచి ప్రవర్తనతో మెలిగి మంచి జీవితాలను అధిరోహించాలని, ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్కరూ ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రాజు, రాము, జ్ఞాన జ్యోతి కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత

**బెజ్జంకి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రములో వందల ఏండ్ల చరిత్ర కలిగిన శాతవాహనులు కట్టించిన ఏకశిల గుట్టపై శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కొలువై ఉండగా ప్రతి ఏటా మార్చి లేదా ఏప్రిల్ మాసములో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలకు శ్రావణమాసములో వైకుంఠ ఏకాదశి సమయములో అధిక సంఖ్యలో భక్తులు ఇతర జిల్లా, రాష్ట్రాల నుండి హాజరవుతారు. శ్రావణ మాసం వచ్చిందంటే ఒకప్పుడు చుట్టూ పక్కల ఊర్లలో నుండి ఎడ్లబండ్లపై కుటుంబ సమేతంగా గ్రామం మొత్తం వచ్చి ఇక్కడే ఉన్నటువంటి పాత స్నాన ఘట్టములో స్నానాలు ఆచరించి స్వామివారికి వారు పండించిన ధాన్యాలు, కూరగాయలు, పూజాద్రవ్యాలు సమర్పించుకుని మొక్కుకుని ఇక్కడే వంటావార్పు చేసుకుని తిని సాయంత్రం వరకు ఆటపాటలతో గడిపి వెళ్లేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎందరో ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి కోసం హామీలిచ్చిన ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఇప్పటి వరకు పాలకులు మారిన పాలనలో ఏ మార్పు లేదు అన్నది సుస్పష్టం. గత మార్చి నెల నుండి ఆలయానికి పాలక మండలి లేకపోవడం, సర్పంచుల పదవీకాలం ముగియటంలో ప్రభుత్వమే పాలన అధికారులచే బ్రహ్మోత్సవాలు జరిపింది.



ఈ బ్రహ్మోత్సవాలకు పాలకులు హాజరు కాకపోవడం గమనార్హం. ఆ పిదప ఆలయ పరిపాలన మర్చిపోయారు. కేవలం హుండీ లెక్కింపుకు మాత్రమే ఎండోమెంట్ అధికారులు వచ్చి చూసుకుని వెళ్లడం జరుగుతుంది. ప్రభుత్వం ఆలయ పాలక వర్గాన్ని నియమించకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రతతో నిండిపోయాయి.

# భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గం

**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** ఏఐటియుసి అబ్దుల్లాపూర్ మెట్ మండల కౌన్సిల్ భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్మాణ మహాసభ మంగళవారం దాసరి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పక్షాన చిన్న చూపు చూస్తున్నాయని కార్మికులకు రావలసిన సంక్షేమ ఫలితాలు రావడంలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులు చాలా నష్టపోతున్నారని వారికి నెలకు 12 వేలు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు, వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్యం 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క కార్మికులకు నెలకు 10 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటియుసి అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శిగా అజ్మీర హరి సింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. అధ్యక్షులుగా దాసరి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేతరాజు నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘంలో అధ్యక్షులు, కార్యదర్శులు నూతనంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శిగా డాల రాములుతో పాటు ఈశ్వరయ్య, ఏ. వెంకటేష్, సిరిగిరి నాగేష్, గడ్డం నరసింహ,ముచ్చపోతుల బాలస్వామి, కలమంద కాసిం, డి.శ్రీను, శీలం బాబు, ఎం.రవి,శ్రీనివాస్, సాగర్ ను నూతన కమిటీలో తీసుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి కార్యవర్గం 28 మంది, కౌన్సిల్ 31 మందితో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.



## ఉప్పల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని రామకృష్ణ నగర్, విద్యా మారుతి కాలనీలలో కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్ల పనులను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి ప్రారంభించారు.విద్య మారుతి కాలనీ 320 మీటర్ల రోడ్డు,రామకృష్ణ నగర్ 345 మీటర్ల రోడ్డు పనులను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన నిధులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. కీర్తి, సైట్ ఇంజనీర్ ప్రశాంత్, విద్య మారుతి కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో జయశంకర్ జయంతి వేడుకలు



**మేడ్చల్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మర్రి దీపిక రెడ్డి మాట్లాడుతూ తన జీవిత పరమార్థమే స్వరాష్ట్ర సాధన అని ఆశయ సాధన కోసం తన జీవితాన్ని అంకితమిచ్చిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా తెలంగాణ జన హృదయాల్లో నిలిచిన ఆయన రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగం మరువలేనిదని తెలిపారు. సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన మహా మేధావి జయశంకర్ అని అన్నారు. జయశంకర్ ఆశయాలు, ఆచరణలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**తాండూరు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** రైతు రుణమాఫీ చేసిన ఘనత దేశంలో కాంగ్రెస్ పార్టీకే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో తాండూరు మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా డిస్టిక్ మార్కెట్ కమిటీ అధికారి సారాల పాని సూచనల ప్రకారం తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డితోపాటు, పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ పర్యవేక్షకులు (సూపర్వైజర్) హబీబ్ అల్వి ఉన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విడతలవారీగా నెరవేరుస్తుందని తెలిపారు. రూపాయలు 250 కోట్ల నిధులతో తాండూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని వివరించారు. ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా ఐదు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.

## పాలకుర్తిలో జయశంకర్ జయంతి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా తెలంగాణ జన హృదయాల్లో నిలిచి, రాష్ట్ర సాధనకు కోసం త్యాగం చేసి, సబ్బండ వర్గాల సమగ్రాభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తెలిపిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు పాలకుర్తిమండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అబ్బోజు యాకస్వామి, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేంద్ర చారి,విశ్వబ్రాహ్మణ పట్టణ అధ్యక్షులు గాంధారి సంపత్, కార్యదర్శి శ్రీపాద శ్రీరాములు స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షులు మత్తోజు రాజు, కార్యదర్శి కడార్ల భానుచందర్, సంఘం సభ్యులు శ్రీపాద ఉప్పల చారి మారోజు ఉపేంద్ర చారి, కొండపర్తి విష్ణుమూర్తి, శ్రీపాద సోమేశ్వరా చారి,మరోజు బిక్షపతి,మోహనా చారి, రవీంద్ర చారి,అరవింద్ భీష్మ చారి, గాంధారి అశోక్,గాంధారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ల్యాప్ టాప్ అందించిన ఎమ్మెల్యే

**ధర్మపురి, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన మహేష్ పుట్టుకతో కంటి చూపు సరిగా లేకపోయినప్పటికీ పట్టుదలతో ఉన్నత చదువులు చదివాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ పై చదువులు చదువుకోవడం తనకు అవసరమగు ల్యాప్ ట్యాప్ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి తనకి లక్ష రూపాయల విలువ గల ల్యాప్ ట్యాప్ ను మంజూరు చేశారు. మంగళవారం ధర్మారం పర్యటనలో ఉన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో ల్యాప్ ట్యాప్ ను మహేష్ కు అందజేశారు.అనంతరం మీడియాతో ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా పట్టుదలతో ఉన్నతమైన చదువులు చదువుతూ తన చదువుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు అయినా ల్యాప్ ట్యాప్ నీ మహేష్ కి అందజేయడం చాలా సంతోషంగా ఉందని,మహేష్ కి భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న మండల కాంగ్రెస్ పార్టీ పక్షన,రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని విధాలా అండగా ఉంటామని,నియోజక వర్గంలో పెద విద్యార్థులకు చదువు విషయంలో



ఎలాంటి ఇబ్బందులు ఉన్న తననీ కలవవచ్చని,రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్య బోధన విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని,ప్రతి పెద విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల యాస, బాషా, సంస్కృతులు, జీవన విధానంపై పూర్తి అవగాహన ఉన్న జయ శంకర్ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారని, జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు.

*-నారాయణపేట ఆగస్టు 6 (నిఘా న్యూస్):*

## రత్నాకర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**రామడుగు, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూరెళ్ల రత్నాకర్ తండ్రి మల్లయ్య గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రఘాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ దేశరాజు పల్లి తాజా మాజీ సర్పంచ్ కోల రమేష్, నేరెళ్ల ఆంజనేయులు, పంజాల శ్రీనివాస్ గౌడ్ రాజశేఖర్ బాలా గౌడ్ తదితరులు ఉన్నారు.

# వయనాడ్ బాధితుల కోసం నిధుల సమీకరణ



**పాలకుర్తి, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** పాలకుర్తి ప్రెస్ క్లబ్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిధుల సేకరణ చేశారు. కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు వయనాడు జిల్లా మొత్తం చుట్టుపక్కల జిల్లాల్లో కొంత భాగం ప్రకృతి విలయతాండవానికి కొండ చర్యలు విరిగిపడి ప్రకృతి బీభత్సానికి వందలాదిమంది మృత్యువాత పడిన సంగతి ప్రజలకు విధితమే. అనేకమంది అన్నార్తుల సహాయార్థం మండల కేంద్రంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ సిపిఎం పార్టీ మండల కమిటీల ఆధ్వర్యంలో వయనాడు వరద బాధితుల సహాయార్థం నిధుల సమీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పాలకుర్తి ప్రజలు 12,770 రూపాయలను వరద బాధితుల సహాయార్థం సమీకరించినట్లు ప్రెస్ క్లబ్ కార్యదర్శి చెరుపల్లి అశోక్ సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తెలిపారు, ఇట్టి కార్యక్రమము రేపు కూడా నిర్వహించనున్నందున ప్రజలందరూ స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య వర్గాలు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు సమస్త ప్రజలంతా వయనాడు వరద బాధితులకు తమకు తోచిన విధంగా సహాయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య సిపిఎం జిల్లా నాయకులు సోమసత్యం ప్రెస్ క్లబ్ సభ్యులు కొత్తకొండ వాసు కోతి సుధాకర్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు పోలాస సోమయ్య మాసంపెల్లి నగన్న కమ్మగాని నాగన్న గౌడ్ నంద్యాల ఉమాకర్ అబ్బోజు యకస్వామి కోల రాము తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వో సుధాకర్.. ఎర్రయ్యలపై చర్యల కోసం ధర్నా



**పలమనేరు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** గంగవరం మండలం గంద్రాజు పల్లి గ్రామానికి చెందిన దళితుల భూమిని అగ్రకుల పెత్తందారులకు అడ్డదారుల్లో రికార్డులు సృష్టించిన వీఆర్వో సుధాకర్, ఎర్రయ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో గంగవరం తాసిల్దార్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్థసారథి, మణి, రవికుమార్ మాట్లాడుతూ దళితుల భూములు అమ్మకం, కొనుగోలు చేయరాదని చట్టం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు అగ్ర కులస్తులు ఇచ్చే డబ్బులకు ఆశపడి దళితుడు ఆరెప్పపై సర్వే నెంబర్ 189/1లో 1.42 సెంట్లు భూమిని అగ్రకులస్తులైన ధరణి, సుబ్రహ్మణ్యంశెట్టి పై నమోదు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులు తమ భూమి ఆన్లైన్లో నమోదు చేయమని రెండు సంవత్సరాలుగా ప్రాధేయ పడుతున్న న్యాయం చేయలేని వీఆర్వోల పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరెప్ప భూమిని ఆన్లైన్లో యధాతథంగా కొనసాగించాలని, అగ్ర కులస్తులకు అడ్డదారుల్లో పాసు బుక్కులు చేసిన వాటిని రద్దు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, అన్నపూర్ణ, సరస్వతి, లక్ష్మమ్మ, సాంబశివ, శివన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గలత



**రాజేంద్రనగర్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దుర్గలత ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్తుమందు వైద్యనిపుణులు డాక్టర్ శ్రీనివాస్ హెడ్ నర్స్ పద్మ, స్టాఫ్ నర్స్ హేమలత సుజాత,ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఫైలేరియా నివారణ మాత్రలు వేసుకోవాలి



### భారతి నగర్ కార్పొరేటర్ సింధు రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ఫైలేరియా వ్యాధి రాకుండా ప్రతిఒక్కరూ ముందు జాగ్రత్తతో నివారణ మాత్రలను వేసుకోవాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సూచించారు. మంగళవారం భారతి నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఫైలేరియా పై వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించి, నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ క్యులేక్స్ అనే దోమ కాటు వల్ల ఫైలేరియా వ్యాధి సోకుతుందని తెలిపారు. ఈ రకం దోమ కుట్టిన తర్వాత ఫైలేరియాకి సంబంధించిన వార్మ్ ఐదేళ్ల నుంచి తొమ్మిదేళ్లు మానవ రక్తంలో ఉంటాయని వివరించారు. అందరూ తప్పకుండా మాత్రలు వేసుకోవాలని, మాత్రలపై ఎలాంటి అపోహ వద్దన్నారు. సాధారణంగా యవ్వన దశలో సోకి పెద్ద వయస్సులో లక్షణాలు బయట పడతాయని, తొలి దశలోనే చికిత్స చేయకుంటే శరీరంలో పలు భాగాలకు వాపు వస్తుందని వైద్య అధికారులు వరలక్ష్మి, భాస్కర్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీ బస్తీ దవాఖానా, బొంబాయ్ కాలనీ బస్తీ దవాఖానా, ఎంఐజి కాలనీ సొసైటీ కార్యాలయాల్లో ఈ నెల ఆగస్టు 10, 11వ తేదిలలో ఫైలేరియా నివారణ మాత్రలను వైద్య సిబ్బంది పంపిణీ చేస్తారని, ప్రతిఒక్కరూ చదివినిగం చేసుకోవాలని కార్పొరేటర్ సింధు కోరారు.

## జయశంకర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి



**ఖమ్మం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎం.పి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజలు కలకాలం గుర్తుంచుకునే మహోన్నత వ్యక్తి అని అన్నారు. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా జీవించారన్నారు. జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సు, తెలంగాణ ఉద్యమానికే ధారపోసిన ఆయన ఆశయం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి కొరకు అడుగులు వేశారన్నారు. జీవితాంతం తెలంగాణ కోసమే తపించి, తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ అంటే మాజీ సీఎం కేసిఆర్ కు అమితమైన గౌరవం ఉందని,అందుకు నిదర్శనంగానే రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక జిల్లాకు,అలానే ఒక విశ్వవిద్యాలయానికి కూడా జయశంకర్ పేరు పెట్టారని నామ పేర్కొన్నారు. నేటి యువత జయశంకర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని, ప్రజా హితం, ఆర్థికాభివృద్ధి,సాంస్కృతిక వారసత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాల్లో జయశంకర్ ఆశయాలను సాకారం చేయాలని నామ ఆకాంక్షించారు.

## తల్లిపాలు అమృతంతో సమానం

### సీనియర్ ప్రజా అధికారిణి డాక్టర్ సక్కుబాయి



**సీతాఫలమండి, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్ లో సి.డి.పి.ఓ సునంద, అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ ప్రజా అధికారిణి డాక్టర్ సక్కుబాయి, కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రత్యూష హాజరై చిన్నారులకు తల్లిపాల ఆవశ్యకతను గురించి స్పష్టంగా వివరించారు. తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని తెలిపారు. శిశువులకు బయటి పాలు వద్దు తల్లిపాలు ముద్దు అని తల్లిపాల ప్రాముఖ్యతను అనుసరించి అవగాహన కల్పించారు.

# శాస్త్రీయ దృక్పథంతో విద్యా బోధన




### జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

**సిద్దిపేట, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** విద్యార్థులు శాస్త్రీయగా ఆలోచించి సమస్యలను పరిష్కరించే విధంగా విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ఎమ్, మనుచౌదరి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ జడ్ పిహైస్కూల్ ను సందర్శించారు. అనంతరం వంటగదిని పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు పట్టికతో పాటు విద్యార్థుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండేటప్పుడు పరిశుభ్రతకు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న తీరుపై విద్యార్థుల చురుకుదనం, ఆడిస్తున్న ఆటల్లో ఉత్సాహం ఏ విధంగా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ లను పరిశీలించి విద్యార్థులు చేస్తున్న పరియోగాలను, నేర్చుకుంటున్న కంప్యూటర్ విద్యను గమనించి అభినందించారు. సమస్య ఏదైనా సంపూర్ణంగా పరిష్కరించే దిశలో నడ్చుకునే శాస్త్రీయ దృక్పథం చాలా అవసరం అని అన్నారు. పాఠశాలలో చేస్తున్న ప్రయోగాలను నిశితంగా పరిశీలించి కొత్త తరం ఆవిష్కరణలు రూపొందించేలా శాస్త్రీయ ఆలోచన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలలో విద్యార్థులు మానిటర్ ద్వారా ఇంగ్లీష్ సబ్జెక్టు ను బోధించడం గమనించి ఇంగ్లీష్ భాష రావాలంటే ప్రతిరోజు కచ్చితంగా ఇంగ్లీషులో సంభాషించాలని ఇంగ్లీష్ న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని, లైబ్రరీలో ఉన్న డిక్షనరీలను ఉపయోగించాలని అన్నారు. గణితమును నేర్చుకోవడంలో సులభమైన మెలకువలను జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు బోధించి గణితం సబ్జెక్టుపై కొంతమంది విద్యార్థులకు ఉండే భయాలను పక్కనపెట్టి, ఏకాగ్రతతో మనసుపెట్టి నేర్చుకుంటే సులభంగా గణితం సబ్జెక్టుపై పట్టు సాధించవచ్చు అని విద్యార్థులకు తెలిపారు. ఈ పాఠశాల మొదటి నుంచి రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు గలదని గుర్తింపును ఇలాగే కొనసాగేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు అత్యుత్తమ విద్యా బోధన, విద్యాగ్రహణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## గంజాయి విక్రయాలపై సమాచారం అందించండి




**దమ్మపేట, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** నిషేధిత గంజాయి రవాణా గంజాయి సేవించే వారిపై నిఘా కోసం జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వెల్లడించారు. దమ్మపేట స్టేషన్ పరిధిలో ఎవరైనా నిషేధిత గంజాయి సేవించినట్లు రవాణా చేస్తున్నట్లు అలానే విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే క్రింది నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు అందించాలని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కోరారు.నిషేధిత గంజాయి రవాణాపై సమాచారం అందించాలని కోరుతూ దమ్మపేట పోలీస్ స్టేషన్ నందు వాల్ పోస్టర్లను స్టేషన్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. గంజాయి రవాణా గంజాయి సేవించేవారి సమాచారం ఈ క్రింది నెంబర్లకు 8712682133. 8712682135 అందించాలనీ. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం లక్ష సాయం

### కృతజ్ఞతలు తెలిపిన పవన్ కుటుంబం



**పటాన్ చెరు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ ఓ వ్యక్తి లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం రెండు నెలల క్రితం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సాయం పొందిన వ్యక్తి లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడడంతో మంగళవారం నీలం మధును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామం రాధమ్మ కాలనీకి చెందిన ఆంధ్రప్రదేశ్ అహోబిలం వాస్తవ్యులు పవన్ కుమార్ లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం నీలం మధు లక్ష రూపాయల సహాయాన్ని అందించారు. అయితే పవన్ కుమార్ లివర్ ట్రాన్సప్లాంటేషన్ అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి తన శస్త్ర చికిత్స బాగా జరిగినట్టు, తాను ఆరోగ్యగంగా ఉన్నట్టు తెలిపారు. ఆర్థిక సహాయాన్ని అందించినందుకు నీలం మధుకు ధన్యవాదాలు తెలిపి, కృతజ్ఞతా భావంతో ఆయనను ఘనంగా సత్కరించారు. తాను సహాయం అందించిన వ్యక్తి ఆరోగ్యం మెరుగుపడడంతో నీలం మధు సంతోషం వ్యక్తం చేశారు.



విశాఖ జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికలకు సిపిఎం దూరంగా ఉంది. ఈ విషయాన్ని 78 వ వార్డు కార్పొరేటర్ సిపిఎం నాయకుడు డాక్టర్. బి.గంగారావు మంగళ వారం తెలిపారు. ఈనెల 7వ తేదీన జరిగే స్థాయి సంఘం ఎన్నికల్లో సిపిఎం పార్టీ పాల్గొనడం లేదని ఆయన ప్రకటించారు. ఎన్నికల్లో వైసీపీ,కూటమి పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాము ఏ పార్టీని బలపరచడం లేదని తెలిపారు.

*-విశాఖపట్నం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):*

## 21 వార్డులో పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం



**మధిర, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పచ్చదనం- స్వచ్ఛదనం కార్యక్రమాన్ని మధిర మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు కౌన్సిలర్ యర్ర గుంట లక్ష్మీ రమేష్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేయడం కేవలం ప్రభుత్వ కార్యక్రమం గానే భావించవద్దని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటే పచ్చదనం స్వచ్ఛదనం కల సహకారం అవుతుందన్నారు కొద్ది రోజులకు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వల్ల ఆశించిన లక్ష్యాలకు చేరుకోలేమని నిత్య ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ సిబ్బందితో కాలువలు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలోయర్ర గుంట లక్ష్మీ రమేష్,మధిర మున్సిపాలిటీ మేస్త్రి ఉద్దండు,వేణు పాల్గొన్నారు.

## కిరాణ దుకాణంలో గుట్కా స్వాధీనం



**నారాయణపేట, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాకోస్గి టౌన్ లో గణేష్ కిరాణా షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కాలు అంబర్ జర ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ కోస్గి పోలీసులు దాడులు నిర్వహించి గుట్కాలను పట్టుకొవడం జరిగింది అట్టి గుట్కా ల విలువ 9700 రూపాయలు ఉంటుందని కిరాణా షాప్ ఓనర్ వినయ్ కుమార్ తండ్రి కృష్ణమూర్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోస్గి హెడ్ కానిస్టేబుల్ చందర్ నాయక్ తెలిపారు.

## ఆగస్టు 9న సెలవు దినంగా ప్రకటించాలి




**చింతూరు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ఈనెల 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున జీవో నెంబర్ 3 పై ఏజెన్సీలో ఆదివాసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆగస్టు 9న సెలవుదినంగా ప్రకటించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం చింతూరులో ఆదివాసి గిరిజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆదివాసీలకు ఒరిగిందేమీ లేదన్నారు.

# దళిత బంధు యూనిట్ల పరిశీలన వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** చింతకాని మండలంలో మంజూరయిన దళిత బంధు పథక యూనిట్ల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చింతకాని మండల గ్రామ దళిత బంధు ప్రత్యేక అధికారులతో దళిత బంధు యూనిట్ల పరిశీలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో స్యాచురేషన్ మోడ్ లో దళిత బంధు పథకాన్ని అమలు చేశారన్నారు. మండలంలోని 25 గ్రామాల్లో 3462 మంది లబ్ధిదారులను గుర్తించగా, 1888 మంది లబ్ధిదారులకు దళిత బంధు సంపూర్ణ లబ్ధిని అందించగా, మిగతా 1574 మంది లబ్ధిదారులకు మొదటి దఫా యూనిట్ల మొత్తం మంజూరుచేయడం జరిగిందన్నారు. దళిత బంధు గ్రామ ప్రత్యేక అధికారులు మొదటి యూనిట్ మొత్తం మంజూరు చేసిన లబ్ధిదారులకు సంబంధించి యూనిట్లు, వారి స్థితిగతుల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. యూనిట్లు గ్రౌండింగ్ అయి, సక్సెస్ గా రన్ అవుతూ, రెండో విడత మంజూరుకు ఎదురు చూస్తున్నవి లేదా మరో క్రొత్త యూనిట్ మంజూరు ఆవశ్యకత ఉన్నది విచారణ చేయాలన్నారు.రెండో దశలో యూనిట్లు మంజూరయి, కొంత కాలం నడిచి ఫెయిల్ అయినవి గుర్తించి, అట్టి యూనిట్ల విషయమై డిఆర్డీఏ ఏపీఎం ల సహకారంతో విచారించి అనుభవం లేక ఫెయిల్ అయింది, కారణాలు తెలుసుకొని,రిహాబిలిటేషన్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. మూడో దశలో దారి మళ్ళిన యూనిట్లు గుర్తించి, ప్రస్తుతం ఫిజికల్ గా లబ్ధిదారుల వద్ద లేనివాటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయి ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి, సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్సి కార్పొరేషన్ సహాయ ఎక్జిక్యూటివ్ సంచాలకులు నవీన్ బాబు, దళిత బంధు చింతకాని మండల గ్రామ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు దివ్య ఔషధం




### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.దుర్గ లత

రాజేంద్రనగర్, ఆగస్టు 6 (నిఘా న్యూస్): గర్భిణీ స్త్రీలు ప్రసవమైన గంటలోపు నవజాత శిశువుకు తల్లిపాలు పట్టించాలని, మొదటి మూడు రోజు వచ్చే తల్లిపాలను ముర్రు పాలు అంటారని ఇది శిశువుకు దివ్య ఔషధంలా పనిచేస్తుందని ఆసుపత్రి సూపరింటెండెంట్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దుర్గ లత స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దుర్గ లత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవజాత శిశువు పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు ఇవ్వడంతో శిశువులలో రోగ నిరోధక ఒక శక్తి పెరుగుతుందని వెల్లడించారు. తద్వారా చిన్నారులకు సంక్రమించే వ్యాధులు ప్రభావితం కాకుండా ఈ రోగ నిరోధక శక్తి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుతుందని వివరించారు. భవిష్యత్తులో నిమోనియా, మధుమేహ వ్యాధి, క్యాన్సర్ వ్యాధి, ఊబకాయం, విరేచనాలు తదితర వ్యాధులు సంక్రమించకుండా తల్లిపాలు సహాయపడుతుందని తెలిపారు. అదేవిధంగా తల్లిపాలు శిశువుకు మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రసవం అయినా తర్వాత తల్లి శిశువుకు పాలు ఇవ్వవలసి ఉంటుంది కావున, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించాలని సూచించారు. తద్వారా తల్లి ఆరోగ్యంతో పాటు శిశువుకు పుష్కలంగా పాలు లభిస్తాయని భరోసా కల్పించారు. నవజాత శిశువు పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు తల్లిపాలు ఇస్తూ, ఆరు నెలల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని కోరారు. తల్లి శిశువుకు పాలు ఇవ్వడంతో తల్లికి తదితర వ్యాధులు దరి చేరవని గుర్తు చేశారు. గర్భాశయ క్యాన్సర్, ఇతర క్యాన్సర్లు, దరి చేరవని తెలిపారు. రక్తస్రావం అయ్యే ఇబ్బందులు ఉండవని వెల్లడించారు. కావున తల్లి శిశువుకు పాలు ఇవ్వడంతో తల్లి శిశు వు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని భరోసా కల్పించారు.

# అటవీ భూముల కబ్జాలపై ఉక్కు పాదం

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రంలో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు బహదూర్ పల్లి లో ఉన్న ఆయుష్ వనంను సందర్శించారు. అక్కడ వన సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. పెరుగుతున్న వనమూలికలను సంరక్షించడం, ఇంకా వాటి సంఖ్య పెంచి అటవీ స్థలం ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవవాలి అన్నారు. అదేవిదంగా జిల్లా లో గాజుల రామారం, సూరారం, బౌరంపేట, గౌడవెల్లి ప్రాంత అటవీ సమూహాలను పరిరక్షనకు కంచెలు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు సందర్శించేందుకు మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగ నిషేధించి వ్యర్థాల నిర్ములనకు తగిన కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైల్డ్ లైఫ్ అనిమల్ ఆక్ట్ 1972 ప్రకారం అటవీ ప్రాంతం ఆక్రమణకు గురైతే తగిన చెర్యలు తీసుకుంటాం అని ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు తెలియజేసారు. అనంతరం గండి మైసమ్మ ప్రాంతం లో ఉన్న స్నేక్ రెస్క్యూ సెంటర్ ని కలెక్టర్ సందర్శించి అక్కడ రెస్క్యూ చెయ్యబడ్డ వివిధ రకాల పాములను వాటి ఆహారపు అలవాట్లు అవి ఏ విదంగా సంచరిస్తాయో వాటి విధి విధానం గురించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాముల విషయంలో మూఢ నమ్మకాలను నమ్మరాదని సమాజంలోని అపోహలను దూరం చెయ్యాలని తెలియచేసారు. అనంతరం స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా స్నేక్ రెస్క్యూ సెంటర్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో డిఎఫ్ఓ జానకి రామ్ సంబంధిత అటవీ శాఖ అధికారులు ఉన్నారు.

# సూపర్ బజార్ నూతన కార్యవర్గం

### ఎమ్మెల్యే అమర్ కు ధన్యవాదాలు తెలియజేసిన కమిటీ సభ్యులు



**పలమనేరు, అగస్టు 6 (నిఘా న్యూస్):** పలమనేరు ది బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ నూతన కమిటీ ఏర్పాటు మంగళవారం జరిగింది. ఈ నెల నాలుగో తేదీతో ప్రస్తుత కమిటీ గడువు ముగియడంతో నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ సహకార సంఘ కమిషనర్ నుంచి జిల్లా కోపరేటివ్ అధికారికి ఆదేశాలందాయి. ఇందులో 11 మందితో కూడిన నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్ చార్జీ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.సూపర్ బజార్ అధ్యక్షులుగా ఆర్.వి.బాలాజీ, ఉపాధ్యక్షులుగా పి.సుధాకర్ రెడ్డి (వి.కోట), సభ్యులుగా కే.చంద్రశేఖర్ రెడ్డి (బైరెడ్డిపల్లి), బి.సత్యమూర్తి (పలమనేరు టౌన్), కట్టా జగదీష్ కుమార్ (పలమనేరు టౌన్), కే.శ్రీరాములు (పెద్దపంజాణి), అశ్రఫ్ అలీ (వి.కోట), బి. సెల్వరాజు (పలమనేరు మండలం), టి.శీనప్ప (గంగవరం), టి. రవి (గంగవరం). కే.కోటేశ్వర్లు (పలమనేరు టౌన్)లు ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక సూపర్ బజార్ లో మేనేజర్ బాలకుమార్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యుల సహకారంతో సూపర్ బజార్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు ఆర్వీ.బాలాజీ పేర్కొన్నారు. అనంతరం పాలకమండలి ఏర్పాటుకు సహకరించిన పలమనేరు శాసన సభ్యులు అమర్నాథరెడ్డిని ఎమ్మెల్యే కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు పట్టణ మరియు గంగవరం మండలం నాయకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నెరవేర్చాలి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.రామచంద్రయ్య



**వికారాబాద్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ నగరంలోని హన్మ కొండలో మంగళవారం టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యాలయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల జేఏసీ చైర్మన్, అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో మారం జగదీశ్వర్ ను శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు,హేమనయక్,ఉపాధ్యక్షులు దుర్గారావు,వంశిధర్ బాబు, జిల్లా నాయకులు శ్రీనివాస్,చిరంజీవి, కుమారస్వామి,భరత్ తదితరులు పాల్గొన్నారు.

*-వరంగల్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):*

## అసత్య ప్రచారాలు మానుకోండి

### బిజెపి నాయకులు కోల కృష్ణ మహేష్



**ముస్తాబాద్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో బిజెపి నాయకుడు కోల క్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. తనపై కొందరు పనిగట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నాడనే నిరాధారా మాటలను నిరసిస్తూ బస్టాండ్ ఆవరణలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా నా వంతుగా చిన్నచిన్న కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే నేను రాజకీయంలోకి రావడం జరిగిందన్నారు. ఇది ఓర్వలేకనే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నాపై అసత్య ప్రచారాలు చేస్తూ కార్యక్రమాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాడని నిరాధార మాటలతో నాపై నిందలు వేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అతనిపై ఎన్నో ఆరోపణలు వచ్చినా వాటిని మేము పట్టించుకోదన్నారు. గ్యాస్ ఇన్సూరెన్స్ పేరుతో డబ్బులు వసూలు చేసిన వ్యక్తులపై మేము డీఎస్ఓ కు కంప్లైంట్ ఇచ్చామని తెలిపారు. కాని మాకు తెలియకుండానే ఆ కంప్లైంటు వాపోసు తీసుకున్న పత్రాన్ని ప్రెస్ మీట్ లో చూపించడం జరిగిందని వెల్లడించారు. ఇలాంటి పనులు చేస్తూ మాపై నిందలు వేయడం సబబు కాదన్నారు. వీలైతే ఊరికి మంచి చేయాలి. ప్రజలను చైతన్యం చేయాలి కానీ నాపై దుష్ప్రచారాలు మంచివి కావన్నారు. నేను ఎలాంటి ఆశలకు తలోగ్గలేదని ఏ చేర్చకైనా సిద్ధమని తెలిపారు. ఎవరు ఎలాంటి వారో ప్రజలకు తెలియాలనే ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకోటి మహేష్,, కిట్టు, శ్రీశైలం,నాని, శ్రీనివాస్, తిరుపతి,పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతి కోసమే జగన్ డ్రామాలు

### టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్.సప్తగిరి ప్రసాద్




**చిత్తూరు, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** జగన్ భద్రత తగ్గించారని ప్రచారం చేయటం వట్టి ఆగిత్యం మాత్రమే. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భద్రత తగ్గించారని అనవసరంగా ప్రచారం చేస్తూ ప్రజల సానుభూతి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని టిడిపి రాష్ట అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక చిత్తూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి హెూదాలో ముఖ్యమంత్రి కి సమానంగా జడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తుంటే నా భద్రత తగ్గించారాని ,అనవసరంగా ప్రచారం పొందడానికి, సానుభూతి పొందడానికి హైకోర్టులో పిటిషన్ వేయటం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. గతంలో తను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులకు, మాజీ మంత్రులకి భద్రతను తొలగించి వారిపై దాడులు జయించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. కానీ చంద్రబాబు నాయుడు ఒక రాజకీయ దక్షిత కలిగిన వ్యక్తిగా తనకి 68 మంది భద్రత సిబ్బందితో భారీ రక్షణ కల్పిస్తున్నారు. తనకిచ్చినటువంటి వాహనాలన్నీ కూడా బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కల్పించి జగన్ మోహన్ రెడ్డి భద్రతని కాపాడుతుంది రాష్ట్ర ప్రభుత్వం. అనవసరంగా సానుభూతి కోసం డ్రామా ఆడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సానుభూతి డ్రామాలు, తన ప్రతిపక్ష హెూదా చంద్రబాబు నాయుడు ఇవ్వాలని, హైకోర్టుకి వెళ్ళటం తన అజ్ఞానానికి నిదర్శనం. ప్రతిపక్ష హెూదా ఇవ్వవలసింది ప్రజలైన విషయాన్ని తెలుసుకోకపోవడం తన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఇప్పుడు భద్రత తగ్గించారాణి ప్రచారం చేయటం తన మూర?త్వానికి నిదర్శనం. ఈ యొక్క ప్రెస్మీట్లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, క్రిస్టియన్స్ సెల్ అధ్యక్షుడు మేషాక్, మైనార్టీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి షబ్బీర్ భాష ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు కుమార్ యాదవ్, పూతలపట్టు బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, మైనారిటీ సెల్ నాయకులు చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను... అడవుల నుండి వెళ్ళగొట్టడమే లక్ష్యమా..?

### కార్పొరేట్ ల లాభాల కోసమే అటవీ సంరక్షణ నియమాలు
### ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంకల మాధవరావు




**శ్రీకాకుళం, ఆగస్టు 6(నిఘా న్యూస్):** కార్పొరేట్ శక్తుల లాభాల కోసమే అటవీ సంరక్షణ నియమాలని ఏ.ఐ.కె.ఎం.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు వంకల మాధవరావు ఆరోపించారు. ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా అడవులను రక్షించు కోవడానికి పోరాడాలని మాధవరావు పిలుపునిచ్చారు. కార్పొరేటర్ల లాభాల కోసమే అటవీ సంరక్షణ నియమాలు, చట్టాలు తెచ్చారని ఆయన విమర్శించారు. మంగళవారం మెలియాపుట్టి మండలం రింపి గ్రామంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ అంతులేని లాభ పేక్షతో కార్పొరేటర్లకు అడవులు కట్ట బెట్టడానికి కుట్రలు చేస్తున్నారు. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అనుకూలంగా చట్టాలను తీసుకొస్తున్నారు. 2023అటవీ నియమాల, సంరక్షణ చట్టాన్ని తీసుకువచ్చారని దుయ్యబట్టారు. ఈ చట్టం ఆదివాసీల మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత అటవీ సంరక్షణ చట్టం 1980సవరించి ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఆదివాసీలు జీవించే హక్కుకు ప్రమాదం వాటిల్లుతుందని తెలిపారు. మెలియపుట్టి కేంద్రంగా ఐటీడీఏ సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ఆదివాసి గ్రామాలు 5వ షెడ్యూల్లో లేనందున ఐదు దశాబ్దాలుగా అఖిలభారత రైతు కూలీ సంఘం, విప్లవ పార్టీల నాయకత్వంలో ఆదివాసి సంఘాలు 5వ షెడ్యూల్ సాధన కోసం అవిరామంగా పోరాడుతున్న ప్రభుత్వానికి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మితిమీరిన లాభాల కోసం అడవుల్లో దొరుకుతున్న ఖనిజాల కోసం ఆదివాసీల పైన నిరంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని మోడీ అధికారంలోకి వచ్చాక ఆదాని, అంబానీలకు అడవులను కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. అటవీ సంరక్షణ నియమాల ప్రకారంగా ఆక్రమించుకున్నోడికి అడవిని సంపదలను స్థిరత్వం చేయడానికి వారితో కొంత ఫైన్ కట్టించు కోవడానికి ఈ చట్టం దోహద పడుతుందని పేర్కొన్నారు. కొమరం భీమ్, బీర్సా ముండ, అల్లూరి సీతారామరాజు, వంటి ఆదివాసీ నాయకులు,అంబేద్కర్ వంటి నాయకుల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.అడవుల నుండి ఆదివాసులు గెంటివేసి నిత్యం అభివృద్ధి గురించి పాలకలు మాట్లాడుతున్నారు.ఆగస్టు9 అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఒక తంతులాగా మార్చారు.ఐక్యరాజ్యసమితి ఆదివాసుల హక్కులు, సమస్యలు ఆయా దేశాలు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిస్తే దానికి భిన్నంగా భారతదేశంలో జరుగుతుందని విమర్శించారు. అనంతరం జరిగిన ర్యాలీలో స్థానిక సర్పంచ్ గొందర గౌరీశ్, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రభ, ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్షులు సవర శ్రీను, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భాస్కరరావు, లక్ష్మణ్, పోలయ్య, రామారావు, వెంకట్రావు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ స్కైవాక్... లిఫ్ట్‌లో ఇరుక్కున్న విద్యార్థులు

### 45 నిమిషాల పాటు లిఫ్ట్ లోనే ఉన్న విద్యార్థులు
### హెల్ప్ లైన్‌కు ఫోన్ చేస్తే స్పందన కరువు



**ఉప్పల్, ఆగస్టు 6(నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద మెట్రో రైల్ స్టేషన్ కి సికింద్రాబాద్, రామంతపూర్, ఎల్బీనగర్, వరంగల్ వెళ్లే మార్గాలకు అనుసంధానం చేసి ఉన్న వరంగల్ బస్ స్టాప్ వద్ద ఉన్న స్కైవాక్ లిఫ్ట్-4 స్ట్రక్ కావడంతో లిఫ్ట్ లో ముగ్గురు విద్యార్థులు ఇరుక్కుపోయారు. సెయింట్ మేరీ డిగ్రీ కాలేజ్ కి చెందిన జాన్సన్, జ్యోతి, వాసవి లిఫ్ట్ ఎక్కువగానే ఆగిపోయింది. వారు వెంటనే లిఫ్ట్ లో ఉన్న హెల్ప్ లైన్ నెంబర్ కు పలుమార్లు కాల్ చేశారు. ఎలాంటి స్పందన రాకపోవడంతో విద్యార్థులు 100 నెంబర్ కు కాల్ చేశారు. దాదాపు 45 నిమిషాల పాటు లిఫ్ట్ లోనే ఉండిపోయారు. ఎల్బీనగర్ ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ ఆధ్వర్యంలోని బృందం ఉప్పల్ ట్రాఫిక్ కానిస్టేబుల్ హరికృష్ణ బాలకృష్ణలు లిఫ్టు -4 వద్దకు చేరుకొని ఎట్టకేలకు లిఫ్టు ఓపెన్ చేశారు. స్కై వాక్ వద్ద ఉన్న సెక్యూరిటీ వద్ద తాళం చెవి లేక పోవడం హెచ్ఎండిఏ అధికారుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. హెచ్ఎండిఏ మెయింటైన్స్ అధికారులు స్పందించక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో పలు మార్లు ఇలాంటి సంఘటనలు జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్కై వాక్ లిఫ్టులు, ఎస్కలేటర్స్ మైంటైన్ చేయడంలో హెచ్ఎండి అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్ఎండిఏ అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ శాంతికోసం... ఐక్యరాజ్య సమితిలో రామకథ

### రామకథను ఐక్యరాజ్య సమితికి అంకితం చేసిన మోరీ బాపు



**హైదరాబాద్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ప్రముఖ హిందూ ఆధ్యాత్మిక గురువు మొరారీ బాబపు తొమ్మిది రోజులు(జూలై 27 నుంచి ఆగస్టు4) వరకు రామకథా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు వివాహకులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు వారు మాట్లాడుతూ 'వసుధైక కుటుంబం' అంటే 'ప్రపంచమే ఒకే కుటుంబం' అనే నినాదాన్ని మొరారీ బాపు ఆవిష్కరించినట్లు తెలిపారు. ఐక్యరాజ్య సమితి డిప్యూటీ సెక్రటరీ జనరల్ అమీనా జె.మహ్మద్ తో సమావేశమైన మొరారీ బాపు 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను(ఎస్ డీజీ) సాధించే ప్రయత్నాలను బలోపేతం చేసినందుకు ప్రశంసించినట్లు తెలిపారు. రామ కథను ఐక్యరాజ్య సమితికి మోరి బాపు అంకితం చేసినట్లు తెలిపారు.

## ఎత్తిపోతల నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి

### అదనపుకలెక్టర్ కు గ్రామ రైతుల ఫిర్యాదు

**లోకేశ్వరం, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** మండలంలోని గడ్చచందా లక్ష్మీనరసింహా ఎత్తి పోతల పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. ఎత్తిపోతల పథకానికి మంజూరైన నిధుల దుర్వినియోగంపై సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం 24 లక్షలను మంజూరు చేసింది. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.



## నత్త నడకగా... మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణ పనులు

- శంకుస్థాపన జరిగి 9 నెలలు గడుస్తున్న సాగని పనులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**అంబర్‌పేట, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నిర్మిస్తున్న కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకగా సాగుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిసారి వర్షాకాలం మూసారంబాగ్ బ్రిడ్జి మునగడం అందరికీ తెలిసిందే. భారీ వర్షాల నేపథ్యంలో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లకు వరద వెల్లువెత్తి వాటి గేట్లు ఎత్తడంతో ఆ వరద మూసీలో చేరుతుంది. ఆ సమయంలో మూసీ ఉప్పొంగి అంబర్ పేట-మలక్ పేట్ మార్గంలో మూసారాంబాగ్ లోయర్ బ్రిడ్జి వద్ద భారీగా నీరు చేరి రాకపోకలు పూర్తిగా నిలిచి పోతాయి. కొన్నేళ్లుగా ఈ పరిస్థితి ఉండడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.52 కోట్ల నిధులను మంజూరు చేసి ఇక్కడ మూసీ నదిపై కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.ఈ బ్రిడ్జి నిర్మాణ పనులకు గత ఏడాది జూలైలో మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు.ఈ క్రమంలో అదే ఏడాది డిసెంబర్ నెలలో అంబర్ పేట్ అలీ కేఫ్-మలక్ పేట్ మార్గంలో ట్రాఫిక్ రాకపోకలను నిలిపివేసి మూసారాం బాగ్ వద్ద ప్రాజెక్ట్ అధికారులు బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.అలీ కేఫ్ చౌరస్తా నుండి భారత్ పెట్రోల్ పంప్ వరకు బ్రిడ్జి నిర్మాణపనులు చేపడుతున్నారు. అయితే పనులకు శంకుస్థాపన జరిగి 9నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మూసీ నదిలో ప్రాజెక్ట్ అధికారులు రెండు పిల్లర్లు మాత్రమే నిర్మించారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. పిల్లర్ల కోసం గోతులు తీయడానికే ప్రాజెక్టు అధికారులకు నెలల సమయం పడుతుందని వారు అంటున్నారు. ఈ పరిస్థితి చూస్తుంటే మరో ఐదేళ్లలో బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందనే అనుమానాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కారణంగా అంబర్ పేట్ నుండి మలక్ పేట్ వెళ్లడానికి తాము గోల్నాక కొత్త బ్రిడ్జి మీదుగా దాదాపు 5 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చాలా సమయం ఇంధనం ఖర్చవుతుందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వాహనదారులు కోరారు.

## మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- చొరవ తీసుకోవాలంటూ గవర్నర్ కు వినతిపత్రం
- మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అనునిత్యం ఆడ బిడ్డలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదని మహిళలపై జరుగుతున్న సంఘటనలను ఆపేందుకు తమ జోక్యం అవసరమని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని రాజ్ భవన్ లో, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఒక అత్యాచార సంఘటన మరువక ముందే మరొక సంఘటన జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి గురించి, ఎన్ సి ఆర్ బి డేటా ప్రకారం 2023లో తెలంగాణలో నేరాల రేటు 12 శాతానికి పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల నుంచి ప్రయాణికుల వరకు మహిళలకు రక్షణ లేదని వారం రోజుల క్రిందట రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడి బొడ్డున మలక్ పెట్ లో ఉన్న అంధుల హాస్టల్ ఉన్నటువంటి అంధ బాలికపైన స్కావెంజర్ అత్యాచారానికి పాల్పడడం జరిగింది. వనస్థలీపురంలో ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్పై సామూహిక అత్యాచారం, ఓ.యూ పి.ఎస్ పరిధిలో ప్రయాణీకురాలిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ అఘాయిత్యం, షాద్ నగర్ పి ఎస్ లో విచారణ అంటూ దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షరహితంగా కొట్టిన తీరును, నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై అత్యాచారం గత కొన్ని రోజుల వ్యవధిల్లోనే సుమారుగా 20 పైగా అత్యాచార ఘటనలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డా. శిల్పారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని చాలా సార్లు బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా జోక్యం చేసుకుంటే తప్ప మహిళలపై నేరాలకు పాల్పడిన నిందితులపై ఎటువంటి కేసులు నమోదు కాలేదన్నారు. అందువల్ల, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై నివేదిక సమర్పించాలని, అలాగే శాంతి భద్రతలను కఠినతరం చేసేందుకు అవసరమైన సూచనలను జారీ చేయాలని బిజెపి మహిళా మోర్చా నేతలు విజ్ఞప్తి చేశారు.

## నాగార్జున సాగర్‌లో పర్యాటకుల సందడి

### పరుగులు తీస్తున్న కృష్ణమ్మ
### 22 గేట్ల ద్వారా నీటి విడుదల



**నాగార్జునసాగర్, ఆగస్టు6 (నిఘా న్యూస్):** నాగార్జునసాగర్‌లో పర్యటకుల సందడితో పండుగ వాతావరణం చోటు చేసుకుంది. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయం నిండికుండలా కను విందులు చేస్తుంది. ఎగువ నుండి భారీగా వరద ప్రవాహం పెరగడంతో పరుగులు పెడుతు కృష్ణమ్మ నాగార్జునసాగర్ జలాశయం చేరుకుంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల జూరాల శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ జలాశయంకు భారీగా వరనీరు చేరడంతో సోమవారం గేట్లను ఎత్తి దిగివకు వీటిని విడుదల చేశారు. సోమవారం అర్ధరాత్రి నీటి ప్రవాహం పెరగడంతో నాగార్జునసాగర్ డ్యామ్ 20 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. మంగళవారం ఉదయం మరో రెండు గేట్లు తెరిచి 22 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగిస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585.20 అడుగులుగా నమోదయింది. శ్రీశైలం డ్యాం నుండి వరద నీరు భారీగా రావడంతో 22 గేట్లు మొత్తం 10 ఫీట్ల మేర ఎత్తి నీటిని దిగకు విడుదల చేస్తున్న ఎన్ఎస్పి అధికారులు. ఇప్పటికే అధికారులు లోతట్టు ప్రాంతాల వద్ద చాపల వేటకు వెళ్లవద్దని గొర్రెల కాపరులు, పశువుల మేతల కోసం ఎవరు వెళ్లొద్దని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నాగార్జునసాగర్ జలాశయానికి 3,15,010 ఇన్ ఫ్లో గా వరదనీరు చేరడంతో 22 గేట్ల ద్వారా 3,55,079 ఔట్ ఫ్లో గా నమోదయింది. నాగార్జునసాగర్ జలాశయం నుండి ఒకేసారి కుడి కాలువ ఎడమ కాలువ ఎస్.ఎల్.బి.సి.ద్వారా నీరు విడుదల కావడంతో రైతులు ఆనందోత్సాహాలతో తమ పంట పొలాల్లో పనిలో నిమగ్నం అయిపోయారు. నాగార్జునసాగర్ డ్యాం గేట్లు తెరిచారు అని ఆ నోట ఈ నోట సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న పర్యాటకులు నాగార్జునసాగర్ డ్యాం అందాలను, జలాశయాలను వీక్షించడానికి తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుండి భారీగా తరలివస్తున్నారు. కృష్ణమ్మ పరవళ్ళు , డ్యాం గేట్ల దగ్గర వచ్చే నీటిసోయగాలను పర్యటకులు సెల్ ఫోన్లలో బంధిస్తున్నారు. సాగర్ లో ఉన్న పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం , అనుపు కొత్త వంతెన ఆంధ్ర వైపు ఉన్న ఎత్తిపోతల వాటర్ ఫాల్స్. పర్యాటకులతో కిటకిటలాడుతుంది. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో నాగర్జున కొండకు లాంచీలో దాదాపు రెండు గంటల సేపు నీటిలో ప్రయాణం చేస్తూ నల్లమల అడవి అందాలను వీక్షిస్తూ కుటుంబ సభ్యులతో స్నేహితులతో ఆనందంగా గడుపుతున్నారు.

## పటాన్ చెరు మీదుగా ఫ్లై ఓవర్

### ఆర్ అండ్ బి ఇంజనీర్-ఇన్-చీఫ్ కు ఎమ్మెల్యే వినతి



**పటాన్‌చెరు, ఆగస్ట్ 6 (నిఘా న్యూస్):** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్ చెరు మీదుగా ఫ్లై ఓవర్ నిర్మించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయనకు కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపట్టనున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలో చేపడుతున్న విస్తరణ పనుల మూలంగా పెద్ద మొత్తంలో వ్యాపార, వాణిజ్య సంస్థల భవనాలు తొలగించాల్సిన పరిస్థితి వస్తోందని తెలిపారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా పటాన్ చెరు మీదుగా ఫ్లై ఓవర్ నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. త్వరలోనే పటాన్ చెరు పట్టణంలో పర్యటించి, నివేదిక రూపొందించి జాతీయ రహదారి సంస్థ విభాగానికి అందించనున్నట్లు రాష్ట్ర ఉన్నత అధికారులు తెలిపారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.

## గద్దర్ కు ఘనంగా నివాళులు



**తూప్రాన్, ఆగస్టు 6 (నిఘా న్యూస్):** తూప్రాన్ లో ప్రజాయుద్ధనౌక, ప్రజాకవి, గాయకుడు, తూప్రాన్ ముద్దుబిడ్డ గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. గద్దర్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతికృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్లు రామునిగారి శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, పల్లెల రవీందర్ గుప్తా, నర్సోజి, మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్, నాగరాజుగౌడ్, నర్సింగ్, సత్యనారాయణ యాదవ్, చిన్నలింగ మల్లికార్జున్ గౌడ్, ఓయూ విద్యార్థి సంఘం నాయకులు శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో రహదారి నిర్మాణం

### అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**మేడ్చల్, ఆగస్టు 6(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 145 సర్వే నెంబర్లు లోని ప్రభుత్వ స్థలంలో ఓ వెంచర్ యజమానులు అక్రమంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని కొందరు అక్రమంగా రోడ్డును నిర్మిస్తున్నారంటూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు మేడ్చల్ తాసిల్దార్ శైలజ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రకాంత్ సర్వేయర్ సిబ్బందితో కలిసి అక్రమంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయించి, ప్రభుత్వ స్థలంలో సర్వే నిర్వహించి రోడ్డు నిర్మాణం అక్రమమని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. అక్రమంగా నిర్మిస్తున్న రోడ్డును కూల్చివేయాలని రెవెన్యూ అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com